# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 6, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## సమసమాజ స్థాపనకోసం తపించిన బాబు జగ్‌జీవన్‌రాం



16లో.. మంత్రి పొన్నం ప్రభాకర్



2లో..

## సీతరాముల కళ్యాణం చుద్దాము రారండి..

### రామాలయాలలో కళ్యాణ సందడి..

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం ఆధేశాల మేరకు హుజురాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్‌జీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు 200మంది పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఆలయానికి చుట్టుపక్కల వాహనాల పార్కింగులు ఏర్పాటు చేసారు. ఆలయానికి వచ్చే నాలుగు ప్రధాన రహదారులలో గట్టి పోలీస్ భద్రత ఏర్పాట్లు చేసారు. ఆలయ ప్రాంగణంలో లోపలికి వచ్చే వాహనాలకు మాత్రమే పరిమిత సంఖ్యలో వెహికిల్ పాస్‌లను అధికారులు విడుదల చేసారు. జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్‌కు పక్కనే ఏర్పాటు చేసారు. విఐపిలకు, వివిఐపిలకు పర్‌లాంగ్ దూరంలో ఉన్న వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేసారు.

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతంలో అపర అయోధ్యగా పిలువబడుతున్న ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ఆలయంలో నేడు శ్రీరామనవమి సందర్భంగా ఈ ఇహలోక వైకుంఠంలో ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవంత పీటల మీద సీతరాముల కళ్యాణానికి ఆలయ ధర్మకర్తల మండలి, ఆలయ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సహాకారంతో కన్నుల పండుగగా ఏర్పాట్లు చేసారు. ఎక్కడ చూసిన ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ప్రాంగణంలో మామిడి తోరణాలు, సప్తవర్ణాల పుష్పాల దండలతో ఆలయ కళ్యాణ మండపం దేదివ్యమానంగా వెలిగిపోతుంది. కళ్యాణ మహోత్సవానికి నాలుగు జిల్లాల నుండి రాములోరి భక్తులు 50వేల నుండి 60వేల వరకు వస్తారన్న అంచనాలతో ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు.




2లో..

## 86 మంది మావోయిస్టులు లొంగుబాటు

సత్ఫలితాలనిస్తున్న ఆపరేషన్ చేయూత

కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడండి..

పోలీస్ అధికారులు చేసిన కృషి మరువలేనిది

లొంగిపోయిన వారికి జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం కృషి చేస్తున్నాం

విలేఖరుల సమావేశంలో మల్టీజోన్1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఇన్నేళ్లు తాము చేస్తున్న పోరాటం దేనికోసం... ఎందుకోసం... దీనివల్ల తమకు వచ్చిన లాభమేంటి... అసలు మావోయిస్టు పార్టీలో ఉంటే తమకు ఒరిగిందేంటి.. బడా నాయకులు తమపై హుకుం చలాయించి తమను బానిసలుగా చేసుకొని హింసలకు గురి చేస్తున్న వారికి ఆపరేషన్ చేయూతలో భాగంగా వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అవగాహన కల్పించి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇచ్చాయి... మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న 86 మంది ఏరియా కమిటీ మెంబర్లు, వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న వారు శనివారం..




13లో..

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- క్రికెట్ జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు**

వేములవాడ, ప్రభాతవార్త : క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, నైపుణ్యం గల క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం నుంచి, తన నుంచి సహాయ, సహా కారాలు ఉంటాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, ఎఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించి ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు.

# నేడే సీతారాముల కళ్యాణం చుద్దాము రారండి..

మొదటి పేజి తరువాయి..

ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ ప్రాంగణాన్ని శనివారం సాయంత్రం 4గంటల నుండే పోలీస్ అధికారులు వారి స్వాధీనంలోకి తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా, హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ సీతరామ చంద్రస్వామి ఆలయం, కమలాపూర్ సీతరామచంద్రస్వామి ఆలయం, జమ్మికుంట మండలంలోని వావిలాల సీతరామచంద్రస్వామి ఆలయం, జమ్మికుంట పట్టణంలోని రైల్వేస్టేషన్ వెనుకాల ఉన్న సీతరామచంద్రస్వామి, వీణవంక సీతరామచంద్రస్వామి ఆలయం, హుజురాబాద్ మండంల చెల్పూర్ సీతరామ చంద్రసా ్వమి ఆలయాలలో నేడు జరుగనున్న సీతరామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలకు మండపాలను ఆలయ నిర్వాహకులు సర్వంగా సుందరంగా అలంకరించారు. ఎక్కడ చూసిన అటు గ్రామాలలో, ఇటు మండలాలలో రాములోరి కళ్యాణ ఉత్సవాల సందడి అడుగడుగున దర్శనమిస్తుంది. ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ఆలయంలో జరిగే కళ్యాణ మహోత్సవాలకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్, భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రముఖ నేతలు, జిల్లా న్యాయమూర్తులు, ఎండోమెంట్ అధికారులు హజరుకానున్నారు.

# 86 మంది మావోయిస్టులు లొంగుబాటు

మొదటి పేజి తరువాయి..

పోలీసుల ఎదుట లొంగిపోయారు. కాలం చెల్లిన పార్టి సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసి ముందుకు వచ్చిన వీరందరికీ పోలీసులు తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ప్రజల్లోకి వస్తే పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని మల్టీ జోన్1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రపురంలో ఉన్న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం తరఫున వీరికి రావాల్సి న రివార్డు అమోంట్ కూడా అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా పోలీసులు, 81బెటాలియన్, 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న “ఆపరేషన్ చేయూత“ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని, హింసాత్మక నక్సలిజంమార్గాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంట సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న (86) మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోవడం జరిగిందని చెప్పారు. వీరిలో ఏరియా కమిటీ మెంబర్లు04, పార్టీ కమిటీ మెంబర్లు ఓఎస్ ఆర్టీసీ 08, ఆర్పిసి మలేషియా 27, ఆర్టీసీ డి ఏ కె ఎం ఎస్20, ఆర్ పి సి ఎన్ ఎం 13, ఆర్ పి సి జి ఆర్ డి09 మంది మల్టీ జోన్ 1 ముందు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదీవాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు ఆకర్షితులై, పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని, కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని, ఈ సంవత్సరంలో ఇప్పటివరకు ఈ రెండు జిల్లాల్లో వివిధ స్థాయిలలో పనిచేసిన 224 మంది మావోయిస్టులు అనగా డివిసిఎం 02, ఏరియా కమిటీ మెంబెర్స్10, పార్టీ మెంబెర్స్25, మిలిసియా మెంబెర్స్74, అర్పిసి మెంబెర్స్ 23, డీఏ కే ఎంఎస్ మెంబెర్స్ 41, సీఎన్ఎం మెంబెర్స్ 31, కొరియర్01 మరియు జీఆర్డీ17 జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ. ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, బలవంతపు వసూళ్ళే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా, అమాయకపు ఆదివాసీ ప్రజలు నిత్య జీవనం కోసం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారి యొక్క మరణాలకు ప్రత్యక్ష కారకులవుతున్నారు. ఇటీవల కాలంలో వీరి దుశ్చర్యల వలన ఊసురు పోలీస్ స్టేషన్ పరిధిలో రాంపూర్ గ్రామానికి చెందిన ఒక ఆదివాసీ మహిళకు కాలు పోగా, సోడిపార గ్రామానికి చెందిన మరొక ఆదివాసీ మహిళ మరణించింది. ఇలాంటి విషయాలు ఎన్నో గ్రహించి, మావోయిస్టు పార్టీ వలన ప్రజలకు ఉపయోగం లేదని, పైన తెలిపిన మావోయిస్టు సభ్యులు పార్టీని వీడి ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. లొంగిపోయి సాదారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు, వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లను లేదా జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాది, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతి ఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడు కృషి చేస్తుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన పెద్ద నాయకులు జనజీవన స్రవంతిలో కలిసినట్లయితే, వారికి ప్రత్యేకమైన నగదు మరియు ఇతర పునరావాస సదుపాయాలు అందించడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుంది. జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు అందరూ మావోయిస్టులతో మాట్లాడి వారికి నమ్మకం వచ్చేలా విధంగా అవగాహన కల్పించారు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా వాడితో మాట్లాడి వాళ్ళని మార్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ములుగు ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ప్రొబేషనరీ అధికారి ప్రతీక్ సాయి, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ కమల్ వీర్. ఇతర అధికారులు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా సిపిఎస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ టి జి సి పి ఎస్ ఇ జగిత్యాల జిల్లా సి పి ఎస్ యూనియన్ ఉద్యోగ, ఉపాధ్యాయ సమావేశంలో శనివారం రాష్ట్ర టి జి సి పి ఎస్ ఇ యు అధ్యక్షులు లింగమొళ్ళ దర్శన్ గౌడ్.. , రాష్ట్ర కోశాధికారి లింగారెడ్డి మారం ఆధ్వర్యంలో జరిగినది. ఇట్టి సమావేశంలో సి పి ఎస్ సంఘ ఆవిర్భావం ఆవశ్యకత మరియు సంఘము బలోపేతం గురించి మరియు పాత పెన్షన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడం పై చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఫ్యామిలీ పెన్షన్ లోని లోపాల, ప్రభుత్వం చెల్లించే మ్యాచింగ్ గ్రాంట్స్ జమ కాకపోవడం ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు పరుస్తున్న యు పి ఎస్ గురించి, సి పి ఎస్ ఉద్యోగులకు సంబంధించిన విషయంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. త్వరలో వీటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఇట్టి కార్యక్రమం నందు జగిత్యాల జిల్లా టి జి సి పి ఎస్ఇ యు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సి పి ఎస్ విధానాన్ని రద్దు



చేసిఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో టీజీ సీపీఎస్ ఈయు జిల్లా శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది జిల్లా కార్యవర్గంజిల్లా అధ్యక్షులు సాయిని శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజేందర్‌ట్రెజరర్ రాజశేఖర్ వైస్ ప్రెసిడెంట్ లు పొన్నాల గంగాధర్ రెడ్డి కారుణ్య కుమార్ ఉమెన్ వైస్ ప్రెసిడెంట్ సంధ్యా రాణి అసోసియేట్ ప్రెసిడెంట్ లుబి. శ్రీహరి రమేష్ సంయుక్త కార్యదర్శి లు పత్రి గంగారెడ్డి. నాగరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ లు జి. గణేష్, ఆర్. వెంకటేష్ ఈసీ మెంబర్ లు జి . మహేష్, సల్మాన్ విజయ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# బాబు జగ్జీవన్ రామ్ II8వ జయంతి వేడుకలు పాల్గొన్న మాజీమంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సంద ర్భంగా శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్, మాజీ మంత్రి జి. రాజేష్ గౌడ్ మరియు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నాయకులు, అధికారులు హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ,"బాబు జగ్జీవన్ రామ్ గారు దళితుల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడు. ఆయన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి," అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరిస్తూ పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ వేడుకలు స్థానిక ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధుల సమక్షంలో జరిగాయి.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన సేవలను తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్మరించుకొన్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూ జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని , ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమని , మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు.

# గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మలు : నేదునూరి జ్యోతి

హసన్ పర్తి, మార్చి 5, ప్రభాతవార్త.

భారత కమ్యూనిస్టు పార్టీ బలానికి గ్రామంలో ఉన్న గ్రామ శాఖలే పట్టుకొమ్మలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి గిన్నారపు రాజు అధ్యక్షతన నిర్వహించిన, గ్రామ శాఖ మహాసభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జ్యోతి మాట్లాడుతూ, వర్గ పోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలే పునాదిగా పనిచేస్తాయని గుర్తు చేశారు. దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడి పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిందన్నారు. నిజాలను నిగ్గు తేల్చి,స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం, దేశ పురోగతి కోసం, అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సభల విజయవంతానికి విరివిగా విరాళాలు అందించి సహకరించాలని పిలుపునిచ్చారు అనంతరం బికేఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీల కమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమోళి మాట్లాడుతూ దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి 100 సంవత్సరాల ఉత్సాహాలను ఘనంగా నిర్వహించి జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని తెలిపారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతసాగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గిన్నారపు రాజు, సహాయ కార్యదర్శులుగా మంద రమేష్, రేణిగుంట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ గణేష్, ఓ సురేష్, ఎన్. శ్రీనాథ్, ఏ. కొమురెల్లి, ఏ. నరేష్, జి. రాజు, సిహెచ్ సమ్మయ్య, సిహెచ్ ఆరోగ్యంను ఎన్నుకొనడం జరిగినది.

# బాబు జగ్జీవన్ రావుకు ఘన నివాళులు

ప్రభాతవార్త ఎలిగేడు:

దళిత హక్కుల పోరాటయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 118 వ జన్మదిన వేడుకల్ని శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రావు కృషి ఎనలేనిది అన్నారు భారతదేశంలో 50 సంవత్సరాలు రిజర్వేషన్లను పార్లమెంటులో కాపాడుకుంటూ వచ్చిన గొప్ప సామాజికవేత్త జగ్జీవన్ రామ్ అన్నారు పాలకులు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య మాజీ ఎంపీపీ కవ్వం పెల్లి లక్ష్మి దుర్గయ్య దళిత నాయకులు బాపయ్య నేతరిపోచయ్య కాంపెల్లి నారాయణ బసంపల్లి శ్రీనివాస్ ఎర్ర శంకర్ లచ్చయ్య సదానందం రవీందర్ సచిన్ రవి శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు కొండ రవి కంపల్లి రాజేశం వద్దూరి శ్రీనివాస్ కొండయ్య నాజర్ సంపత్ ఓదెలు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు రైతుల ఎదురు చూపు

కొనరావుపేట, ప్రభాతవార్త.



రైతులు ఆరుగాలం కష్టించి వరి సాగు చేశారు. పంట చేతికందే సమయంలో భూగర్భ జలాలు ఒక్కసారిగా పడిపోవటంతో పంటలను కాపాడుకోవడానికి నానా తంటాలు పడ్డారు. చేతికందిన ధాన్యం యంత్రాలతో జోరుగా వరి పంటను కోతను చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర పొంది లబ్ధి పొందడానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పోసి కేంద్రాలకు ప్రారంభానికి ఎదురు చూస్తున్నారు. మండలంలోని ఐకెపి సింగల్ విండో, ఎఎంసి ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో కొనుగోలు చేస్తారు. కానీ కొన్ని గ్రామాల్లో ముందుగానే కోతలు రావడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉన్నది. ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

**80 లక్షల మెట్రిక్ టన్నులు...**

జిల్లాలో యాసంగిలో 178 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. సుమారు 1.80లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి వస్తోందని అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ ఏ గ్రేడ్ రూ.2,320, బి గ్రేడ్ రూ.2,300 పొంది లబ్ధి పొందడానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. కొనుగోళ్లలో జాప్యం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా కొందరు రైతులు వేరుగా రైస్ మిల్లులకు తరలించి విక్రయిస్తున్నారు. త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

నేను 15 ఎకరాల్లో వరి సాగు చేశా. 8 ఎకరాల వరి కోసి పక్షం రోజులు కావస్తోంది. ఏటా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయిస్తాను. సుమారు 500 పైగా బస్తాల ధాన్యం ఆరబెట్టి కుప్పపోశాను. అధికారులు స్పందించి, అవసరమైన వసతులు కల్పించి వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి. కొనుగోలు కేంద్రంలో స్థలం సరిపోక కొందరు రైతులు రోడ్ల వెంట ధాన్యం కుప్పలు పోయాల్సి వస్తోంది. వేగంగా కొనుగోలు ప్రక్రియను నడిపిస్తే రైతులకు కొంత ఇబ్బందులు తప్పుతాయి.

-కదిరి శ్రీనివాస్, రైతు, నిమ్మపల్లి

**రెండు, మూడు రోజుల్లో ప్రారంభం**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పరిశీలించాం. రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాం. తేమ శాతం వచ్చేలా రైతులకు అవగాహన కల్పించేందుకు, ఇతర నిబంధనలు పాటించేందుకు సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశాం. నిబంధనలు పాటించిన రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించబోం. దళారులను విక్రయించి నష్టపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలి.

– రామకృష్ణ డిసిఒ, రాజన్న సిరిసిల్ల జిల్లా

# అణగారిన వర్గాల కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.అనంతరం మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ..జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని, ఆయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ సమతా వాది..ప్రజాస్వామ్య వాది.జవహర్ లాల్ నెహ్రూ తో సమానంగా సేవలు అందించారు.వ్యవసాయ, రక్షణ, ఏ మంత్రి పదవి చేపట్టిన ఆ మంత్రి పదవికే వన్నె తెచ్చారు.హరిత విప్లవం విజయవంతం చేయడంలో, కార్మికుల హక్కులు కల్పించ డం లో ఎనలేని కృషి చేశారు. బాబు జగ్జీవన్ రామ్ పాలన దక్షత ను ఆదర్శంగా తీసుకోవాలి బాబు జగ్జీవన్ రామ్ తో వ్యక్తిగత పరిచయం ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాననీ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణతో వాటి విలువలు పాటించాలి. ప్రభుత్వ విప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..దేశానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఒకవైపు, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం మరో వైపు బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఏడాదిలోగా జగిత్యాల జిల్లాలో బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గాజుల రాజేందర్, శ్రీనివాసరెడ్డి, ఏమే భారీ, గూగుల్ హరీష్ , రమేష్ బాబు, దుర్గయ్య రా గురువీర్ గౌడ్ స్వామి రెడ్డి పాల్గొన్నారు.

# దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**– కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**– ముత్తారంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం**

ముత్తారం, ప్రభాతవార్త.

దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కళ్లల్లో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్రభుత్వ గొప్ప చెప్పుకోవడం శోచనీయం

**– బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మడుపోజు వెంకట్రాజం**

**– మైదంబండలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం**

ముత్తారం, ప్రభాతవార్త:

ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పది వేల కోట్లు సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణీ చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకోవడం శోచనీయమని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మడుపోజు వెంకట్రాజం అన్నారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని 3 కోట్ల 50లక్షల మందికి కేంద్ర ప్రభుత్వం తరుపున నెలకు 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలో మాత్రమే బియ్యం ఇస్తూ ఐదు కిలోల బియ్యం తామే ఇస్తున్నట్లు చెప్పుకోవడం అభినందించాల్సిన విషయం కాదన ఇఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫొటో, సంబంధిత శాఖ మంత్రి ఫొటోతోపాటు ప్రోటోకాల్ ప్రకారం ప్రధాన మంత్రి ఫొటోను కూడా ముద్రించాలని డిమాండ్ చేశారు.



# నేరాలు-దారుణాలు

## టిఆర్ నగర్ లో గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తారక రామారావు నగర్ ధరూర్ గ్రామ శివారులో షేక్ నజీర్ తండ్రి షరీఫ్ తారక రామారావు నగర్కి చెందిన వ్యక్తి దగ్గర 131 గ్రాముల గంజాయిని పటుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని కేసు నమోద చేశారు.

## మిస్సింగ్ కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఏరియాకు చెందిన భూపతి సంపత్ కుమార్(55) అనే వ్యక్తి కనిపించడం లేదని అతని భార్య భూపతి హేమ ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరగంటి రవి తెలిపారు. తన భర్త భూపతి సంపత్ కుమార్ వృత్తి ఎల్ఐసి ఏజెంట్ గా పనిచేస్తాడని, గత పది సంవత్సరాలుగా ఆర్థిక లావాదేవీలలో ఇబ్బందులకు గురి అవుతూ ఉన్నాడని, కానీ గత సంవత్సరం నుండి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువవడంతో ఇంట్లో చెప్పుకుంటూ బాధపడేవాడని అన్నారు. అదే విషయం మనసులో పెట్టుకొని తేది 5.04.2025 న ఉదయం 10:30 గంటలకు హుజురాబాద్ లో ఎవరినో కలిసేది ఉందని ఇంట్లో చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయాడని, ఎంతసేపు చూసినా ఇంటికి రాకపోవడంతో ఫిర్యాది ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ అని రాగా పిఎస్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి తెలిపారు.

# దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన నేత బాబు జగ్జీవన్ రామ్

ఎస్సై దత్తాద్రి

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూదూరి శోభన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్సై దత్తాత్రి మాట్లాడుతూ బాపూజీ గా ప్రసిద్ధి చెందిన బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడు సామాజిక న్యాయ పోరాట యోధుడు అణగారిన వర్గాల కోసం పోరాడిన నేత విశిష్ట పార్లమెంటేరియన్ నిజమైన ప్రజాస్వామ్య వాది కేంద్రమంత్రి సమర్థవంతమైన పాలనాదక్షకుడు అసాధారణ ప్రతిభావంతుడైన వక్త బాబు జగ్జీవన్ రావు అన్నారు. కమ్యూనికేషన్ రైల్వే శాఖ ఆహార వ్యవసాయ రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పూదూరి శోభన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వంటి మేధావిని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శాతరాజు లక్ష్మీ రాజ్యం. పాఠశాల ఉపాధ్యాయులు సునీత ,గంగ కానిస్టేబుల్ గొల్ల రవి, తిరుపతి ,విద్యార్థిని లు పాల్గొన్నారు.

# రాములోరి కల్యాణానికి ముస్తాబైన రామాలయం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మల్కపేట ఆలయంలో ఆదివారం జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి ఆలయం ముస్తాబవుతుంది. ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఆలయ నిర్వహకులు, టిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మి నరసింహా రావు పర్యవేక్షిస్తున్నారు. దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. దేవాలయ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని, భక్తులకు అన్నదానం కూడా ఉంటుందని తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అంబేద్కర్ నగర్లో గల బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను స్థానిక మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి ఆర్డిఓ జివాకర్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక, సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరగని పోరాటం సాగించిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని అన్నారు. దళితుల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన జగ్జీవన్ రావు బాటలో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ తలవంతుగా కృషి చేయాలని సూచించారు. అలాగే బిజెపి టిడిపి టిడిపి టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్ టిడిపి అధ్యక్షుడు మానుక ప్రవీణ్ కుమార్, బిసి సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, బలిజ రాజరెడ్డి, ఎంబెరి నాగభూషణం, ఆడేపు మధు, పుప్పాల ప్రభాకర్, సంగ లింగం రఫీ, నయిమ్, మాడవేణి నరేష్, కస్తూరి లక్ష్మీ నారాయణ, మచ్చ కవిత, సొగ్రాబి, సుజాత దళిత సంఘాల నాయకులు వుయ్యాల నర్సయ్య, చిట్యాల లచ్చయ్య, చెట్పల్లి లక్ష్మణ్, పసుల కృష్ణ ప్రసాద్, బెక్కెం అశోక్ మాదిగ కుల సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేష్, ఉపాధ్యక్షులు ఎస్ మహేష్, కార్యదర్శి రాజశేఖర్, ప్రభాకర్, అశోక్, దశరథం గంగనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ మిని పంక్షన్ హాల్ కు 5లక్షల నిధులు ప్రకటించిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



దేశ మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల పక్షన నిలబడి వారి అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన మహానేత పెరిట కోరుట్లలో నిర్మించనున్న మిని పంక్షన్ హాల్ కు ఐదు లక్షల నిధుల ప్రకటించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావుకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం కోరుట్లలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జరిగిన జయంతి ఉత్సవాలలో జగ్జీవన్ రామ్ విగ్రహనికి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని దశదిశలా విస్తరించి కార్మిక రంగంలో అనేక సంస్కరణలకు అద్యుడుగా నిలిచి ఎనలేని సేవలు చేసిన మహనీయుడి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన పెరిట నిర్మించనున్న పంక్షన్ హాల్కు ఐదు లక్షలు ఇవ్వనున్నట్లు వెంటనే టెండర్లు పిలుస్తామన్నారు. దేశ అత్యున్నత భారత రత్న అవార్డు ఇచ్చి బాబు జగ్జీవన్ రామ్ ను గౌరవించాలని పేట భాస్కర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ బిసి సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణు, కాంగ్రెస్, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, బలిజ రాజరెడ్డి, ఎంబెరి నాగభూషణం, అడేపు మధు, పుప్పాల ప్రభాకర్, సంగ లింగం రఫీ, నయిమ్, మాడవేణి నరేష్, కస్తూరి లక్ష్మీ నారాయణ, మచ్చ కవిత, సొగ్రాబి, సుజాత దళిత సంఘాల నాయకులు వుయ్యాల నర్సయ్య, చిట్యాల లచ్చయ్య, చెట్పల్లి లక్ష్మణ్, పసుల కృష్ణ ప్రసాద్, బెక్కెం అశోక్ మాదిగ కుల సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేష్, ఉపాధ్యక్షులు ఎస్ మహేష్, కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్, అశోక్, సామల్ల దశరథం, బలవంతుల గంగానర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ సినారె కళాభవన్లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నాయకులు కత్తి వెంకటస్వామి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పిసిసి కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ లు పాల్గొని ప్రసంగించారు. ముందుగా నాయకులు, కార్యకర్తలతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామన్నారు. మాకు సార్వభౌమత్యం, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్థుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదా లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయని, విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో శాంతి అహింసను పూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రమాణం చేశారు.. అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంపై ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించగా అందరు వీక్షించి రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొమిరెడ్డి రాములు 2వ వర్ధంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** దివంగత మెట్ పల్లి మాజీ శాసనసభ్యులు కొమ్మిరెడ్డి రాములు ద్వితీయ వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## కేపీస్ విద్యార్థులకు ఐఐటీ - నీట్ పరీక్ష నిర్వహణ

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త



పట్టణం లోని కోరుట్ల పబ్లిక్ స్కూల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం స్పెక్ట్రాపై ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో ఐఐటీ - నీట్ ప్రాతిపదిక పరీక్షను ఆన్లైన్ టాబ్ మోడ్లో నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షల నమూనాలను ముందుగానే పరిచయం చేయడం, వారి అకడమిక్ స్థాయిని పటిష్టం చేయడం ప్రధాన ఉద్దేశమని, టాబ్లెట్లు ఉపయోగించి నిర్వహించిన ఈ డిజిటల్ పరీక్ష విద్యార్థులకు సాంకేతికతతో కూడిన ఆధునిక అనుభవాన్ని కెపిఎస్ యందు గత 7 సంవత్సరాల నుండి ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సులు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరము నుంచి ఈ ఫౌండేషన్ కోర్సులను 10వ తరగతి విద్యార్థులకూ విస్తరించబోతున్నామని, అలాగే ఐఐటీ ఫౌండేషన్ విద్యను నూతన మార్గాల్లో అభివృద్ధి చేసి, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే దిశగా ముందడుగు వేస్తామని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు.

## అఖిలభారత యాదవ మహాసభ యువజన విభాగం మండల కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



అఖిలభారత యాదవ మహాసభ యువజన విభాగం మండల కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు కోరుట్ల మండలాధ్యక్షునిగా బినవేని రంజిత్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అంగా మహేష్ యాదవ్, కోరుట్ల టౌన్ ప్రెసిడెంట్ గా రమేష్ యాదవ్, జనరల్ సెక్రటరీగా సాయికుమార్ యాదవ్ లను జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ లు నియమించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ కుంభం మహేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గడేల రాజు యాదవ్, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు రెబ్బాస్ మధు యాదవ్, కసాడి గంగాధర్ యాదవ్, రామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త** పలు అభివృద్ధి పనులలో భాగంగా 19 వ వార్డు సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడ నర్సింగ రావు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గత పదివేల బీఆర్ఎస్ పాలలో కోరుట్ల పడటం అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పల్లెలు పట్టణాలు తేడా లేకుండా రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల గంగాధర్, ఆడేపు కమలమధు, శీలం వేణుగోపాల్, ఎంబెరి నాగభూషణం, రఫీ, ప్రవీణ్, మచ్చ కవిత, సుజాత, సోగ్రాభి, కళ్యాణి లతోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విస్మయం-2కే25 వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ వారి విస్మయం 2025 వార్షికోత్సవ వేడుకలు శనివారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ మంజుల రమాదేవి మరియు పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు , జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ రావు బాబు జగ్జీవన్ రావు జయంతి నీ పురస్కరించుకొని వారి పటానికి పూల మాల వేసి ,జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని తో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాలపై అవగాహన ఉండాలని తెలిపారు. విద్యార్థి దశ లోనే కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు .యువత వివిధ బాధ్యతాయుతమైన పనులు చేపట్టి అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు . ప్రతి విద్యార్థి తాను అనుకున్న ఆశయాలు సాధించి ఆదర్శంగా ఉండాలని సెల్ఫోన్లకు , ఇతర వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని అని అన్నారు . ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన టెక్నాలజీ పరంగా విషయాలను తెలుసుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలు, చాలా అవసరమని మరియు ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల నృత్యాలు నాటికలు ప్రేక్షకులను అల్లరించాయి. ఛత్రపతి శివాజీ నాటిక ప్రత్యేకంగా ఆకట్టుకున్నది .ఇతిహాసాల గురించి తెలిపే వేంకటేశ్వర కళ్యాణం , నవ శక్తీ అమ్మ వార్లు, దేశభక్తిని కలిగించే విధంగా ఆర్మీ సాంగ్, పల్లె వాతావరణాన్ని, ప్రకృతిని రైతుల గొప్పతనన్ని తెలిపే సాంగ్ ఎడ్యుకేషన్ ఆఫ్ గర్ల్స్ మరియు తండ్రి కొడుకుల అనుబంధం పైన చేసిన నృత్యాలు చూపరులను ఆలోచింప చేశాయి. తల్లి తండ్రులు వారి పిల్లల తో (ఫ్యామిలీ డాన్స్) చేసుక నృత్యం ప్రేక్షకులను కనువిందు చేసింది. మహిళల కష్టాలు వారి అభ్యున్నతి గురించి చేసిన నాటిక చూపరులను కంటతడి పెట్టించింది . ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, , మంజుల రమాదేవి ,మోనిక రావు,రజిత, అజిత , సుమన్ రావు , ఉపాధ్యాయ బృందం ,తల్లి తండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

---

## అంగన్వాడిల ఆధ్వర్యంలో శ్రీమంతాల వేడుకలు

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని సెక్టార్ పరిధిలో కొల్వాయి గ్రామంలో శుక్రవారం రోజున ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల వేడుక నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ తెలిపారు.గర్భిణీ బాలింతలు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చేటువంటి ఒక పూట సంపూర్ణ భోజనాన్ని తీసుకోవాలని ప్రతినెల వారి యొక్క మరియు పిల్లల యొక్క ఎత్తులు బరువులు తీసి వారి యొక్క పోషణ స్థితిని తెలుసుకోవాలని వివరించడం జరిగిందిని అంగన్వాడీలలో లభించే పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా బలమైన ఆరోగ్యమైన పిల్లలకు జన్మనివ్వడానికి దోహదపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి రాహుల్ , ఏ.ఎన్.ఎం ఆశ మరియు అంగన్వాడీ టీచర్స్ లింగమ్మ ప్రబలత ,యశోద, లక్షి ్మ, ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

---

## జగిత్యాల జిల్లా తెలంగాణ ఐకేపీ సెర్ప్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐకేపీ సెర్ప్ ఎపియం ల యూనియన్ సమావేశం శనివారం రోజున నిర్వహించారు సమావేశం లో తెలంగాణ ఐకేపీ సెర్ప్ ఎంప్లాయిస్ జగిత్యాల జిల్లా యూనియన్ ఎపియంల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులు గా జిల్లా కార్యాల్నయ కి చెందిన ఏపియం కోల.శ్రీనివాస చక్రవర్తి ఉపాధ్యక్షులు గా కోరుట్ల మండల ఎపియం ఆనం.శంకర్ ప్రధాన కార్యదర్శి గా కథలాపూర్ మండల ఎపియం పి. నరహరి సహాయ కార్యదర్శి గా పెగడపల్లి మండల ఎపియం డి. సమత కోశాధికారిగా ధర్మపురి మండల ఎపియం వై.రమాదేవి ఎన్నికయ్యారు సలహాదారులు గా ఆర్.చంద్రకళ,జి.సి. రాజయ్యను నియమించారు. ఈ సంద ర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల అమలులో ఐకేపీ సిబ్బంది పాత్ర అతి ముఖ్య పాత్ర అని మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని అలాగే జిల్లా లో ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహణ ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు పక్రియ గ్రామ ఐక్య మహిళా సంఘాల ద్వారా జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ గ్రామీణభివృద్ధి డి. ఆర్. డి. ఓ సహకారంతో కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా అమలు చేస్తామని అన్నారుఈ సమావేశం మాజీ జిల్లా తొలి అధ్యక్షులు వోదెల గంగాధర్ సభ్యులు హుస్సేన్ త్రివేణి ఇంకా పలువురు ఎపియం లు తదితరులు పాల్గొన్నారు

---

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీగా బోగోజీ ముకేశ్ ఖన్నా నియామకం

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్సెక్రటరీగా నియమించినట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవదల్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్ శుక్రవారం ప్రకటనలు పేర్కొన్నారు2007నుండి కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్యుఐ నుండి గుర్తింపు జగిత్యాల నుండి కాంగ్రెస్ లో రాష్ట్ర స్థాయి పదవి వరించడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త , సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు, భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపియస్ జగ్జీవన్‌రామ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి సురేష్ , డి సి ఆర్ బి, ఎస్ బి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు మరియు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ఆల్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం 118 జయంతి వేడుకలను నిర్వహించారు.శనివారం సంఘ జిల్లా కార్యాలయంలో బాబూ జగజ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 9మంది నిరుపేదలకు గొడుగులు,పాదరక్షలు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1991 లో భారత ప్రభుత్వం తపాల బిళ్ళ మీద బాబూ జగజ్జీవన్ రాం ఫోటో పెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్ రావు,నాయకులు ఎం.డి.ఇక్బాల్,యాకూబ్ హుస్సేన్,సింగం గంగాధర్,పుప్పాల నర్సింగరావు, కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,సింగం పద్మ,జిల్లా,డివిజన్,మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

## ఆరవ రోజుకు చేరిన శ్రీ శిరిడి సాయినామ సప్తాహం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రం కృష్ణ నగర్ లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో గత సోమవారం ప్రారంభమైన సాయినామ సప్తాహం, నిన్న ఆరవ రోజుకు చేరింది. నిన్న స్త్రీలు నాలుగు బ్యాచులు కూడా బ్లూ కలర్ వస్త్రధారణతో వచ్చారు. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగుతున్నాయి. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నామ స్మరణ తో భక్తులు కోలాటాలు,నృత్యాలు, ఆటపాటలతో, అలరిస్తున్నారు. భక్తులందరికీ కూడా ఆలయ నిర్వాహకులు చాయే, అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఎనిమిది రోజులు భక్తుల అందరి ఇళ్లలో కూడా పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, తవుటు రవిచంద్ర,, యాదగిరి మారుతీ



రావు, కడలి రామకృష్ణ, రామకిషన్ రావు, కంచి కిషన్, శిరపురపు రాజ లింగం,తౌటు రామచంద్రం,ఆలయ అర్చకులు వేణుమా ధవాచార్య, సంజయ్ శర్మ, నీరజ్ శర్మ, వివిధ సత్సంగాల సభ్యులు పాల్గొన్నారు.

---

## జ్వాలాముఖి క్షేత్రం పీఠాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి రాధిక, మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హిమాలయాల ప్రాంతంలో వెలసిన విశేషమైన శక్తి కల్గిన అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా పిలవబడుతున్న జ్వాలాముఖీ క్షేత్రం ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష ్మణ్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

---

## హనుమాన్ ఆలయంలో హుండీ లెక్కింపు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోనిశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు జరిగింది.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత లోక లింగ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం భక్తులు ఆంజనేయ స్వామి కి చెల్లించిన నగదు అక్షరాల పద్ నాలుగు వేల ఒక వంద పద్ నాలుగు రూపాయలు (14,114) ముడుపులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పుల మహేష్, బాను చందర్, అమరగాని పురుషోత్తం,తాటికొండ వేణు,వజ్రారెడ్డి,దేవసాని శంకరయ్య,బెజ్జంకి రమేష్,తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల నేత రాములు సేవలు ఎనలేనివి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే,సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి రాములు బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు చేశాడని,ఆయన సేవలు మరువలేనివి అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని కొమిరెడ్డి రాములు నివాసంలో శనివారం రెండవ వర్ధంతి సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పార్టీ నాయకులు కార్యకర్తలు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లతో కలిసి రాములు చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు రాములు సేవలను కొనియాడుతూ.. బడుగు,బలహీన వర్గాల కీర్తి గౌరవాన్ని దశ దిశల చాటిన కొమిరెడ్డి రాములు ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి,విద్యార్థి దశ నుండే ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించారన్నారు.బీసీ బిడ్డగా ఈ ప్రాంతంలో బలమైన నాయకుడిగా ఎదిగారని, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా చట్టసభల గురించి సంపూర్ణ అవగాహన ఉన్న ఆయన, ఉమ్మడి రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి తనను ఆశ్రయించిన ఎంతోమందికి న్యాయం చేశారన్నారు.తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అన్ని రంగాలలో వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన శాసనసభ్యులుగా కొనసాగిన కాలంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చే ఎన్నో పథకాలు అమలుపరిచి లబ్ధి చేకూర్చేలా కృషి చేశారన్నారు. సెంట్రల్ లైటింగ్ నిర్మాణం, పట్టణంలో ఫిల్టర్ బెడ్ నిర్మాణం, ఈ సేవ కేంద్రాలతో పాటు, మెట్పల్లి పట్టణ మున్సిపల్ భవన నిర్మాణం, గంగనాల ప్రాజెక్టు, బాదనకుర్తి వంతెన నిర్మాణం ఆయన హయాంలోనే జరిగాయన్నారు. నియోజకవర్గంలో సుమారు 1000 ఎకరాల ప్రభుత్వ భూ పంపిణీ చేశారని,వ్యవసాయానికి కరెంటు కొరత లేకుండా నియోజకవర్గంలో సబ్ స్టేషన్ ల నిర్మాణం జరిపారని, ఇందిరమ్మ పథకం కింద గూడు లేని ఎందరికో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నీడ కల్పించారన్నారు. ఎన్కౌంటర్ హత్యలకు ఎదురొడ్డి పోరాడి,ఎందరో అభాగ్యులకు బతుకుబాగ్యం కల్పించారని,దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అడిషనల్ సొలిసిటర్ జనరల్ గా తన సేవలందించారని పేర్కొన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించి అక్షరాస్యతను పెంపొందించడంలో భాగంగా తండాలు, పల్లెలు, మొదలుకొని పట్టణాల వరకు ప్రభుత్వ పరంగా స్కూళ్లు, కళాశాలలు నిర్మించారని,ఆయన లేని లోటు ఎవరు పూడ్చలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు, అబ్దుల్ హఫీజ్, సురభి అశోక్,వేముల శ్రీనివాసరావు, ఎండి రైసుద్దీన్, పూదరి నర్సా గౌడ్,అల్లూరి మహేందర్ రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి,బెజ్జారపు శ్రీనివాస్, వంగ వేణు,యామరాజయ్య, జియావుల్ హక్, కొమిరెడ్డి శేషు, శ్రీనివాస్,కంతి హరికుమార్,కాజా అజీమ్,ఎండి అక్బర్ ఖలీద్,పెంట ప్రణయ్,బర్ల వంశీ,జవిడి రాజారెడ్డి,బోయిని హనుమాండ్లు, పొన్నాల యల్లేష్, షేర్ భరత్,జంగస్వామి,శేఖర్, జయరాజ్, ప్రతాప్, నాగరాజు, పాపేష్,సార్ల అంజయ్య,కృష్ణమూర్తి,రాములు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేస్తోంది అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవనంలో పట్టణ, మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 27 మంది లబ్ధిదారులకు శనివారం నర్సింగరావు అందచేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ..27 మంది లబ్ధిదారులకు రూ.8,74,000 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి కోరుట్ల నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దాదాపు రూ. 3. కోట్ల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు అన్ని విధాల లబ్ధి చేకూర్చిందని, ఆరోగ్య విషయంలో అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద చేయూతనిస్తుందని, గత ప్రభుత్వం కంటే అత్యధిక నిధులు కేటాయించిందని తెలిపారు. అలాగే నిరుద్యోగుల కోసం కొత్తగా



సబ్సిడీతో రుణ సౌకర్యము కల్పిస్తుందని, దీనిని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ ,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్,మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్, మాజీ కౌన్సిలర్ యమ రాజయ్య, పూదరి నర్సా గౌడ్, శ్రీనివాసరావు ,గంగ స్వామి, జాజాల రాజ్ కుమార్, జాకీర్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాల నేత మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు శనివారం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశాన్ని దిక్సూచిగా నడిపించే విధంగా యువత పాటుపడాలని వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్, రెడ్డి పూదారి నర్సా గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ మార్గం గంగాధర ,యామ రాజయ్య, రమేష్ శ్రీనివాసరావు నాయిని సురేష్ జాజాల రాజగోపాల్ మహేందర్ జాకీర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండలం నాయకులు పాల్గొన్నారు.

# కాశీబాగ్ హనుమాన్ ఆలయ అధ్యక్షుడిగా రంజిత్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని అతి పురాతన కాశీభాగ్ హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన యామ రంజిత్ ను శనివారం హనుమాన్ దీక్షా స్వాములు కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో ఆలయ ప్రాంగణంలో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.అనంతరం ఆలయ అధ్యక్షుడు రంజిత్ ను జువ్వాడి నర్సింగారావు శాలువతో ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈసందర్భంగా జువ్వాడి నర్సింగారావు కు ఆలయ అధ్యక్షుడు రంజిత్ కృతజ్ఞత తెలుపుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని జువ్వాడి ని కోరారు.తనను ఏకగ్రీవంగా ఎన్నుకొని, మద్దతు తెలిపిన స్వాములకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమిడి దిలీప్ ,రంగు సంపత్ గౌడ్, అంబాల సుదర్శన్, జెట్టి లక్ష్మణ్, ఎర్రోళ్ల హనుమాండ్లు, పూదరి నర్సా గౌడ్,మనోజ్,మారుతి, ప్రసాద్, లక్ష్మణ్ తేజ,యశ్వంత్ ,పార్థు,దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఎమ్మెల్యేల పనితీరులో సంజయ్‌కి రాష్ట్ర స్థాయి 12వ ర్యాంకు

### పీపుల్స్ పల్స్ సంస్థ సర్వేలో వెల్లడి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల పనితీరుపై పీపుల్స్ పల్స్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి 12వ ర్యాంకు వచ్చినట్లు ఆసంస్థ ప్రతినిధులు సర్వే జాబితాను శనివారం ప్రకటించారు. కాగా.. వైద్య వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మొదటిసారిగా కోరుట్ల ఎమ్మెల్యేగా గెలుపొందారు.నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన ప్రజలతో మమేకమవుతూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటు,నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు కూడా అందిస్తున్నారు.తమ ఎమ్మెల్యే పనితీరుపై రాష్ట్రస్థాయిలో 12వ స్థానం రావడం పట్ల నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములుకు ఘన నివాళులు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మెటుపల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు రెండవ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మల్లాపూర్ మండలం మాజీ అధ్యక్షులు జావిడి రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినీ హన్మాండ్లు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు గారి ఆశయాలను కొనసాగిద్దామని బడుగు బలహీనుల కోసం ఎంతగానో కృషి చేశారని నక్సల్ సిద్ధం నమ్మిన వ్యక్తి గా ఎన్నో పోరాటాలు చేశారు అని బడుగు బలహీ నులకు భూపంపిణీ చేశారు అని దమ్మున్న లీడర్ గా ఈ నియోజకవర్గంలో ఒక రాజకీయ ఫ్యాక్టరీ తెరిచినట్టుగా ప్రతి ఒక్కరిని రాజకీయంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే చెందుతుందని వారి అనుచరులు ఎక్కడ ఉన్న గుండె ధైర్యంతో బతుకుతారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కటకం గంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పుప్పాల వినోద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొత్తూరు మారుతి కుక్కదూగా నరసయ్య కుక్కదుర్గ సాయిలు అరిగడ్డి సురేష్ గంగుల శ్రీనివాస్ మాదాసు రణధీర్ నరేష్ సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడి అంత్యక్రియలు పూర్తి

### - నివాళులర్పించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు తానిపర్తి కాంతారావు శుక్రవారం శుక్రవారం మృతి చెందడంతో శనివారం బంధువులు స్వాతంత్ర సమర యోధులు హాజరై వారికి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు శుక్రవారం రాత్రి పార్తీవదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు శనివారం పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై కాంతారావు కు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు పెద్దపెల్లి ఆర్డీవో గంగయ్య కాంతారావు పార్థివదేహానికి జాతీయ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు అంత్యక్రియలు మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు లతోపాటు స్వాతంత్ర సమరయోధులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వీర్నపల్లిలో డా.,జాగ్జీవన్ రామ్ జయంతి



వీర్నపల్లి ప్రభాత వార్త

/ కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయులు డా.,  బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎంపిడిఓ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు ఇట్టి జయంతి వేడుకల్లో ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్,వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్,ఏ పి ఓ శ్రీహరి,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

సిరిసిల్ల టౌన్ప్రభాత వార్త



జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ మహేష్ బి గితె, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప లు బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను  జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్సీ అభివృద్ధి శా!!ఖ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు, ఆయా శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం ఉపాధి పనుల్లోఏ ఎం సి డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్,,

వీర్నపల్లి ప్రభాత వార్త



// మండల ప్రజలకు శ్రీరామ నవమి రాములోరి కల్యాణ మహోత్సవ పండుగ సందర్బంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు,మండలంలోని గర్జనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్ ఈ సందర్బంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమయాన్ని వృధా చేయకుండా ఉపాధి హామీ పనులకు వెళ్లాలని ప్రభుత్వాలు ఉపాధి హామీ పనులను వ్యవసాయనికి అనుసంధానం చేయాలనీ అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శారద్యంలోని కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా కార్యక్రమల్లో పాల్గొంటు ఉపాధి పనులకు సైతం వెళుతున్నట్టు డైరెక్టర్ సంతోష్ నాయక్ తెలియజేశారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం బాబు జగ్జీవన్ రావ్ 118 జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ లో జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, స్వరూప, ఆకుల బాలరాజ్, మ్యాన ప్రసాద్, గజ్జెలి కిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ బిగితే మహేష్ అన్నారు. శనివారం జగ్జీవన్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గీతే మహేష్ చిత్రపటానికి పులమాల వేసి ఘనమైన నివాళులర్పించారు . ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహనీయుడు  స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా పని చేశారన్నారు. బయోగ్రఫీ పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా కరువు కోరల్లో చిక్కిన భారతావని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి  భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కయ్యానికి కాలుదువ్విన బ్రిటిష్  శత్రువులను మట్టి కరిపించి భారతదేశానికి విజయాన్ని సాధించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి, యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని  కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ అడ్మిన్ రమేష్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

గంభీరావుపేట,ప్రభాతవార్త :



జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కై కాంగ్రెస్ నాయకులు శనివారం గంభీరావుపేట మండలంలో పాదయాత్ర నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ అధ్యక్షతన మండల పరిధిలోని  మల్లారెడ్డిపేట శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి పాదయాత్ర చేపట్టారు. అనంతరం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  మరియు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, విగ్రహాలకు  పూలమాలవేసి యాత్రను కొనసాగించారు. జై బాపు  జై భీమ్ జై సంవిదాన్ యాత్ర మల్లారెడ్డిపేట నుండి మొదలై ముచ్చర్ల, లింగన్నపేట కొత్తపల్లి, రాజుపేట గ్రామాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి, రాజ్యాంగ విలువలను పరిరక్షి ంచుకోవాలి లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పక్షాన పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని, మహాత్మా గాంధీ  ఆశయాన్ని ప్రతి ఒక్కరి ముందుకు పాదయాత్ర ద్వారా తీసుకెళుతున్నట్లు వివరించారు. పాదయాత్రలోవ్యవసాయ మార్కెట్ కమిటీ  చైర్మన్ కొమిరిశెట్టి విజయ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు గుర్రం రాజు గౌడ్, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి,  సోషల్ మీడియా నాయకులు శంకర్ లతోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

.ముస్తాబాద్ ఏప్రిల్ 05 ప్రభాతవార్త

సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ట్రాక్టర్ డ్రైవర్ల యజమాన్యం తోసమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ట్రాక్టర్ డ్రైవర్లకు వాహనం నడిపేటప్పుడు లైసెన్స్ తప్పనిసరి ఉండాలని తెలిపారు ట్రాక్టర్ కి ప్రభుత్వం జారీచేసిన నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాలని వాహనం అతివేగంగా నడపరాదని నిరక్ష ్యం చేయవద్దని సూచించారు. గుర్తింపు పర్మిషన్ లేని ఇసుక గాని మట్టి గాని డంపు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

సిరిసిల్ల వార్త



## డా.,బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త //



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు భారత మాజీ ఉపప్రధాని డా.,  బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు గర్జనపల్లి గ్రామంలో శనివారం రోజు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గొర్రె కరుణ రంజిత్, బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్,కాంగ్రెస్ నాయకులు ఇసంపల్లి బాబు, జిల్లా భవన నిర్మాణ సంస్థ ఉపాధ్యక్షులు గుంటుకు నరేందర్, నగరపు పోచయ్య, సుమన్, రాజయ్య, మైకేల్, అనిల్, మల్లేష్, నర్సయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల  అమలుకై పోరాటం

ఇల్లంతకుంట, ప్రభాత వార్త //

ఇచ్చిన హామీల అమలుకై పోరాటం తప్పదని సిపిఐ జిల్లా కమిటి సభ్యులు మంద సుదర్శన్ పేర్కొన్నారు.మండలములోని తాల్లపెల్లి లో శనివారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిష్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అయిందని సూచించారు.ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా పార్టీ నిర్మాణం ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల ప్రజా పోరాటాల్లో తామే ముందు వరుసలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు.అంతే కాకుండా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరారు.పెరుగుతున్న దరలకనుగునంగా ఉపాధి హామీ కూలీల పనిదినాలను మరియు కూలిరేట్లను పెంచాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం , రాజు, శంకర్,ఎల్లయ్య, మల్లయ్య నర్సయ్య, బాబు ,తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

.ఇల్లంతకుంట, ప్రభాతవా

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,దేశ మాజీ ఉప ప్రధాని ,ఆదర్శ నేత బాబూజీ 118 వ  జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు  బస్ స్టాండ్ ఆవరణలో  మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారూఖ్, ఎంపిడివో శశికళ, నాయకులు ఎలగందుల ప్రసాద్, గుండ్రెడ్డి రాజు,సావనపెల్లి రాకేష్,మంద రాజు,తడ్కపెల్లి భూమయ్య,రాగటి దేవదాసు, గన్నేరం నర్సయ్య, పసుల వెంకట్ , కాసుపాక శంకర్ ,బెజ్జంకి శ్రీనివాస్, మచ్చ రాజలింగం,కూనబోయిన భాగ్యలక్ష్మి ్ర బాలరాజు, బద్దం హన్మంత రెడ్డి, పోతరాజు పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో ప్రారంభమైన ఉపాధి పనులు

!వీర్నపల్లి ప్రభాత వార్త

మండలంలోని వీర్నపల్లి గ్రామంలో ముమ్మరంగా ఉపాధి పనులు కొనసాగుతున్నాయి ఈ సందర్బంగా ఏ పి ఓ శ్రీహరి మాట్లాడుతూ కూలీలు ఉదయం ఎండ తీవ్రం కాకముందే కూలీలు పనికి బయలుదేరి పనులు ముగించుకోవాలని అన్నారు కంధకాలను సరైన కొలతలతో తవ్వాలని అన్నారు వేసవి కాలం దృశ్య త్రాగేనీటిని వెంట అధికంగా తీసుకోని వెళ్లాలని,పనులు నిర్వహించే చోట టెంట్ ఏర్పాటు చేసి ఫాస్టయిడ్ బాక్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అస్టెంట్ రాజు కు సూచించారు గంగాధరి రాజు, పసుల బాబు, గంగాధరి అనిల్ కూలీలు ఉన్నారు

# రామా.. శ్రీరామ.. అన్నంపెట్టిన మాకే.. సున్నం పెట్టారు..

## ఇక్కడ వ్యాపారులు.. కరివేపాకులు..

## అసంతృప్తి వలయంలో వ్యాపార వర్గాలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపర అయోధ్యగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లాకే ఏకైక తలమానికంగా ఉన్న ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థానంలో ప్రతి యేట రాములోరి బ్రహ్మోత్సవాలు జరుగుతూనే ఉంటాయి. ఆనాడు ఆ మహానీయుని మదిలో మెదిలిన దృడ సంకల్పంతో వ్యాపార, వాణిజ్య వర్గాలు మంచి కార్యక్రమానికి ముందడుగు వేసాయి. 10 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలలో రాములోరి కళ్యాణోత్సవం పర్వదినాన ఆశేశంగా తరలివచ్చే వేలాది మంది భక్తులకు జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ వారు స్వచ్చందంగా మహాఅన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. 2019నుండి ఇల్లందకుంట రాములోరి ఆలయానికి పాలకవర్గం లేక రాజకీయ పార్టీలలో అనిశ్చత, అధికార పార్టీలో అధిపత్యపోరుతో ఆనాటి నుండి ఆలయంలో పాలకవర్గ కమిటీలను అప్పటి ప్రభుత్వాలు మళ్లి తిరిగి ఏర్పాటు చేయలేకపోయాయి. 15మాసాల క్రితం రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇల్లందకుంట, జమ్మికుంట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీని పట్టుకుని, పార్టీ కొరకు కృషి చేసిన నాయకులు నాటి నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, దేవస్థాన కమిటీలో చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా పాలకవర్గ సభ్యులుగా నియమకం కావడానికి ఎందరో ఎవరి ప్రయత్నాలు వారు చేసారు. ఇదిగో కమిటీ వచ్చే.. అదిగో కమిటీ వచ్చే.. అంటూ కాలయాపన చేయడంతో పుణ్యకాలం ముగిసిపోయింది. సరిగ్గా 24గంటల ముందు తెలంగాణ దేవదాయ, ధర్మదాయ (ఎండోమెంట్) డిపార్ట్‌మెంట్ నుండి ఎట్టకేలకు రినోవేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ 14మంది పేర్లతో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శుక్రవారం రాత్రి పొద్దుపోయాక ఉత్తర్వులు జారీ చేసారు. ఇంత వరకు బాగానే ఉంది.

ఆనాడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా, నేడు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ సహాకారంతో వ్యాపార, వాణిజ్య వర్గాలు అయన మదిలో మెదిలిన సంకల్ప బలం మేరకు, ఆయన చూపిన మార్గంలో నాటి నుండి నేటి వరకు మహాఅన్నదాన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ సారి సైతం మంత్రి ఆధేశాలతో వ్యాపారవర్గాలు ఆయన మీద గౌరవంతో యదావిధిగా మహాఅన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాటి తెలంగాణ ఉద్యమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట, ఆయన పిలుపు ఈ ప్రాంత ప్రజలకు, వ్యాపార, వాణిజ్య వర్గాలకు రాములోరి ఆధేశాలుగా కొనసాగుతున్నాయి. అన్ని రంగాలలో జమ్మికుంట ప్రాంతంలో జరిగే సంక్షేమ కార్యక్రమాలు, అధ్యాత్మిక కార్యక్రమాలకు, అన్ని రాజకీయ పార్టీల సదస్సులకు జమ్మికుంట ప్రాంత వ్యాపార, వాణిజ్య వర్గాల సహాకారం తీసుకుంటున్నారన్నది జగమెరిగిన సత్యం. 5సంవత్సరాల తర్వాత ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దేవస్థానానికి శాశ్వత పాలకవర్గాన్ని నియమిత కాలానికి పరిమితం చేస్తూ ప్రకటించవల్సిన సమయంలో కాలయాపన జరిగి, రినోవేషన్ కమిటీని ఏర్పాటు చేయడం సంతోషమే. అయినప్పటికి ఈ కమిటీలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన వ్యాపార, వాణిజ్య వర్గాలు అందులో ఆర్యవైశ్యులు ఏ ఒక్కరిని కూడా కమిటీలో సభ్యునిగానైన తీసుకోకపోవడం పట్ల జమ్మికుంట ప్రాంతంలోని వ్యాపార, వాణిజ్య వర్గాలు శుక్రవారం తీవ్ర నీరాశ, నిస్పృహలకు గురైయ్యారు. 10 సంవత్సరాలుగా రైస్ మిల్లుకు గింత సొమ్ము, కాటన్ మిల్లుకు గింత సొమ్ము ఐక్యంగా వ్యాపారులు ఉండి, ప్రతియేట ఏడు లక్షలు మొదలుకుని, 10లక్షల వరకు డబ్బులు చందాలు వేసుకుని, పెద్దల మీద గౌరవంతో వారి ఆధేశాల మేరకు దైవికంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నిర్వహించే రెండు వందల మందిలో ఒకరికైన, ఇద్దరికైన పాలకవర్గంలో సభ్యునిగానైన ఇవ్వవల్సిన ధర్మం లేదా..? అంటూ పలువురు వ్యాపారులు ప్రభాతవార్తతో తమ గోడును వెల్లబోసుకున్నారు. ధర్మబద్దంగా అధ్యాత్మిక దైవిక కార్యక్రమాలలో వ్యయ, ప్రయాసాలకు ఓర్చి సేవలందిస్తున్న వ్యాపార వర్గాల నుండి ఎవరికి ఇచ్చిన వారు సంతోషించేవారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అధికార పార్టీల నేతలకు జమ్మికుంట, ఇల్లందకుంట ప్రాంతానికి చెందిన ఒకరిద్దరి వ్యాపారుల పేర్లను వారికి నచ్చిన వారికి స్వచ్చందంగా ముందుండి సేవ చేసే వారిని గుర్తించి, కమిటీ కూర్పు చేసిన నేతలకు ఈ ప్రాంత నేతలు వీరి పేర్లు అందించవల్సి ఉండే. ఇక్కడ అలా జరగలేదు. వ్యాపార వర్గాలను కేవలం కూరలో ఉప్పులాగా వాడుకోవడం, జమ్మికుంట ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్యులను అన్ని రకాల వంటకాలలో కరివేపాకులా వాడేసి, వదిలినట్లు ఉందని పలువురు వ్యాపారులు విస్మయం వ్యక్తం చేసారు. 10 సంవత్సరాలుగా అన్నదానం చేస్తున్న వ్యాపార వర్గాలకు చివరికి ధర్మకర్తలా కూర్పులో మమ్ములను విస్మరించడం మంచిది కాదు.. అంటూ వారు ఆవేదన వ్యక్తం చేసారు. దేవుడికి సేవ చేసే వాళ్లమే కానీ, దేవుడికి ఖర్చు చేసే సొమ్మును అన పైస దుర్వినియోగం కాకుండా కాపాడే ధార్మికబుద్ది ఉన్న జమ్మికుంట ప్రాంత వ్యాపారులను అధికార పార్టీ నేతలు విస్మరించడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గంలో సర్వత్ర చర్చానీయంశంగా మారింది. ఈ రోజు మిల్లుకు 25వేల రూపాయలు చందాలు వేసుకుని, లక్షలాది రూపాయలు పొగు చేసుకుని, ఇంత మంచి కార్యక్రమం చేపడితే వ్యాపారులను విస్మరించారు. దేవునికి సేవ చేసుకునే అవకాశమే వ్యాపారులకు ఇవ్వనప్పుడు ఇక రేపు రానున్న రోజుల్లో వ్యాపార వర్గాలకు రాజకీయంగా ఏం మేలు చేయగలరు అన్న అనుమానాలు వ్యాపార వర్గాల్లో వెల్లువెత్తుతున్నాయి. 25వేల రూపాయలు ఒక మిల్లు యజమాని చెల్లిస్తే.. దేవస్థానంలో రాములోరి కళ్యాణానికి 8టికెట్లు వస్తాయని, 8కుటుంబాలు కళ్యాణానికి హాజరయ్యే ఆవకాశం ఉందని, అలాంటిది వ్యయ, ప్రయాసాలకు ఓర్చి 10ఏళ్లుగా సేవలందిస్తున్న 5ఏళ్ల తర్వాత ఈ ప్రాంత వ్యాపారులను విస్మరించరన్నది నిజాం కాదా..? రామా..! ఓ శ్రీరామ..!! ఈ సమస్యకు నీవే పరిష్కారం చెప్పాలంటూ వ్యాపారులు వాపోతున్నారు. అన్నం పెట్టిన వారికే సున్నం పెట్టారన్నది.. నిజం కాదంటారా..? వారికి అవకాశం ఇవ్వకూడదు అంటారా..? అందరు ఆత్మవలోకనం చేసుకోవల్సిన అవసరం ఎంతైన ఉంది.

# దళిత తొలి దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్..

## మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్..

**మానకొండూర్,ప్రభాతవార్త:**

సమసమాజ స్థాపనకై కృషిచేసిన దళిత తొలి దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. శనివారం మానకొండూరు మండల కేంద్రంలోని తూర్పు దర్వాజా వద్ద, లక్షీ మ్రపూర్, వన్నారం గ్రామాలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానకొండూరు మండల కేంద్రంలో దళిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ



ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప నేత బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. ఆయనను ప్రతి ఒక్క ఆదర్శంగా తీసుకోవాలి తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకల్లో, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మండల బిజెపి అధ్యక్షుడు ప్రవీణ్, దళిత సంఘం నాయకులు రాపాక రాజేశ్వర్, రోడ్డ అంజి, గసి గంటి సంపత్, కొంద్ర శంకర్ ఎలకపల్లి పౌల్, ఆంజనేయులు, నరసయ్య, మండల నాయకులు ప్రేమ్ కుమార్, ఎండి తాజుద్దీన్, జంగమయ్య, ఉప్పు రవీందర్, గుంటి అశోక్, రాపాక రంగస్వామి, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెంపుడుకుక్కతో వాకింగ్ కు వెళ్ళి

## ప్రమాదవశాత్తు డ్యాంలో పడి మృతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

పద్మానగర్ సమీపంలోని మానేరు డ్యాం నీటిలో పడి బాలుడు సాయి సులోషన్ రావు(17) మృతి చెందాడు. శనివారం సాయంత్రం ముగ్గురు బాలురు పెంపుడు కుక్కతో ఆడుకుంటూ నీటి వద్దకు వెళ్ళగానే ఎండ వేడికి కుక్క నీటిలోకి పరుగెత్తింది.కుక్కకు ఉన్న బెల్టు చేతిలో ఇరుక్కు పోవడంతో కుక్కతో పాటు నీటిలో పడిపోయిన బాలుడు(17) ఈత రాకపోవడంతో కుక్కతో పాటు నీట మునిగి మృతిచెందాడు . గన్నేరువరం గ్రామానికి చెందిన బాలుడి కుటుంబం నగరం లోని మంకమ్మతోటలో నివాసము ంటున్నారు. అక్కడే ఉన్న కొందరు బాలుడిని కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. నీటిలో వెతకగా..బాలుడు మృతదేహ ంతో పాటు పెంపుడు కుక్క మృతదేహం కూడా బాలుడితోనే బయటకు వచ్చింది. సంఘటన స్థలంలోని మృతదేహానికి పంచానామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తము కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు కొత్తపల్లి పోలీసులు తెలిపారు.

# గ్రామపంచాయతి కార్మికుని కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామపంచాయతిలో పని చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య అనే కార్మికుడి తల్లి మృతి చెందగా శనివారం ఆయన ఇంటికి సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల గ్రామ పంచాయతి యూనియన్ నాయకులు వెళ్లి పరామర్శించి జమ్మికుంట మండల యూనియన్ సహకారంతో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏండిగా రవీందర్ రావు, లద్దనూరు కుమార్, కమిటి సభ్యులు కోశాధికారి, మేకమల్ల రాము మృతురాలి కుమారుడు సమ్మయ్య కు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు పేరుగు అశోక్, ఆసాల సారయ్య, కమిటీ సభ్యులు రాచపల్లి మొగిలి, రవి, భద్రయ్య, సంపత్, సతీష్, ఓదెలు తదితరులు పాల్గొన్నా



# మృతుని వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాద మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మరణించిన వ్యక్తికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదని అన్నారు. పోలీసులకు ఉన్న కొంత సమాచారం ప్రకారం అతని పేరు రాకేష్ అయి ఉంటుందని భావిస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తి హుజురాబాద్ ప్రాంతానికి ఎందుకు వచ్చాడు. ఏ ప్రాంతం నుంచి వచ్చాడో తెలియడం లేదని అన్నారు. వ్యక్తి ఆరెంజ్ కలర్ షర్టు, వైట్ ప్యాంటు ధరించాడని అన్నారు. యువకుని వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. సమాచారం మరింత త్వరగా వెళ్లేందుకు ప్రతి ఒక్కరు తమ వద్ద ఉన్న సోషల్ మీడియా గ్రూపులలో వైరల్ చేయాలని అన్నారు. ఎవరికైనా యువకుడి వివరాలు తెలిస్తే 8712670773, 7569919123 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో రూ. 5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బీజేపీ నాయకులు శనివారం భూమిపూజ నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ మంజూరు చేసిన నిధుల ద్వార చేపట్టిన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిధులు మంజూరికి కృషి చేసిన మంత్రి బండి సంజయ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ శాఖ



అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్, రాజిరెడ్డి, కృష్ణకాంత్ యాదవ్, విగ్నేష్, రవీందర్, మోహన్, మాజీ సర్పంచ్ దోమకొండ ఎల్లం, దేవరాజు, శ్రీశైలం, చంద్రం యాదవ్, సంతోష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని జగ్జీవన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యాక్రమంలో ఎంపీడీఓ అనుముల రాజేందర్, ఎంపీఓ రాజేశ్వర్‌గౌడ్, అంబేద్కర్ సంఘాల మండల శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, ఉపాధ్యక్షులు ఇరిగి భానులతో పాటు రెవెన్యూ, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా లోని వారి విగ్రహానికి పూలమాలవేసి బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర మైనార్టీ అధ్యక్షుడు షౌకత్, నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు అరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, చింతకుంట మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

అణగారిన ప్రజల శ్రేయస్సు కు జీవితాన్ని అంకితం చేసి, అజాతశత్రువుగా రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం,, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడు బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున మొగిలిపాలెం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయులన్నారుదళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేత అని తెలిపారు. దళిత హక్కుల కోసమే కాకుండా మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారనీ, తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించే వారనీ, అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారనీ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. .బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట. అనుసరించిన ఆదర్శాలు. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చ కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి రెడ్డి , బీజేవైఎం మండల అధ్యక్షులు గ్నడ్డ అరుణ్ , ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్ ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, బూత్ అధ్యక్షులు అరవింద్, సంపత్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పి.జి. కళాశాల ఫేర్వెల్ పార్టీ వేడుక సంబరాలు "ఆరేవోయిర్ 2025" నిర్వహించారు. శనివారం రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్స్ లో ఘనంగా ఈ వేడుకలు జరిగాయి. కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డిగా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్తు మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలలో రాణించాలంటే విషయపరిజ్ఞానము ఒకటే సరిపోదన్నారు. నైపుణ్యాలని పెంపొందించుకోవాలని దానికి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కాలేజీలో అవలంబిస్తున్నా ట్రైనింగ్ ని ఉపయోగించుకోవాలని సూచించారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు కష్టపడిన అనుభవాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎన్నుకొని, ప్రణాళిక బద్దంగా కష్టపడి చదివితే ఎలాంటి విజయం అయిన సాధించావచ్చు అని తెలిపారు. సర్వస్వాన్ని వెచ్చిస్తున్న తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నా జీవితం మారిపోతుంది అని కలాలు కంటు భ్రమలో బతికితే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఎలాంటి జీవితం కోరుకుంటున్నారో దానికి అనుగుణంగా లక్ష్మాన్ని ఏర్పరుచుకొని, దానిని సహాకారం చేసుకోవాడినికి ప్రయాత్నలు మొదలు పెట్టిన క్షణం నుంచే మార్పు మొదలు అవుతుందని తెలిపారు. అనుకూల సమయం కొసం వేచి చూస్తు ఉండాకుండా, సమయాన్ని మీకు అనుకూలంగా మార్చుకోవాలన్నారు. 1, 3, 5 సెమిస్టర్ పరీక్షాలలో ప్రతిభా కనబర్చిన విద్యార్థులకు, ఇన్ఫోసిస్, టిసియస్ వంటి ఎన్నో బహుళాజాతి సంస్థలలో ప్రాంగణ నియామకాలను సాదించినా విద్యార్థులను మెమోంటోతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, ఎన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన మహాశక్తి దేవాలయం.

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

సీతారాముల వారి కళ్యాణానికి మహాశక్తి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకల కోసం మహాశక్తి దేవాలయ ఆవరణ ప్రాంగణాన్ని విశేష అలంకరణలతో కనువిందు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రారంభం కానుంది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. కళ్యాణం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తులకు అందించే అన్న ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. సమస్త భక్తులు సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.



## మానకొండూరు మండల కిసాన్ అధ్యక్షునిగా బుర్ర శ్రీకాంత్ గౌడ్ ..

*.మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మద్ది కుంట గ్రామానికి చెందిన బుర్ర శ్రీకాంత్ గౌడ్ ను కిసాన్ సెల్ మండల అధ్యక్షుడుగా నియమించినట్లు శనివారం తెలిపారు. మద్దికుంట గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్ గత కొన్నేళ్లుగా పార్టీ బలోపేతం కోసం చేస్తున్న సేవలను గుర్తించి డిసిసి అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, ఉపధ్యక్షుడు ధ్వావ శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చేతుల మీదుగా అందజేశారు. నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, కిషన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు దావ్య శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి కి మండల నాయకులకు శ్రీకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ను క్యాంప్ కార్యాలయంలో బుర్ర శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియామకమైన శ్రీకాంత్ గౌడ్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ బలోపేతం కోసం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళుతూ తమవంతుగా కృషి చేస్తానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ఏప్రిల్ 5భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవాలు శనివారం తిమ్మాపూర్ మం డల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వ ర్యంలో అదే విధంగా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు కనకం రాములు అద్యక్షతన వేరు వేరుగా జరిగిన జయంతి వేడుకల్లో ఆయన విగ్రహా నికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నేటి యువత జగ్జీవన్ రాం జీవితా న్ని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొని, దళితులు, బహుజనులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా చైతన్యమై జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో రాజ్యాధికారాన్ని సాధించాలని పిలుపు నిచ్చారు. గత రెండు సంవత్సరాల క్రితం నెలకొల్పిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు, జగ్జీవన్ రామ్ ల విగ్రహాలను ఈ నెల 14 లోపు ఆవిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని కొమురయ్య, ఎలుక ఆంజనేయులు, మాతంగి శంకర్, వంతడుపుల సంపత్, దుండ్ర రాజయ్య, మామిడి సాగర్, రెడ్డిగాని రాజు, రావుల శ్రీనివాస్, అలవాల సంపత్, పార్నంది జలపతి, కన్నం నర్సయ్య, బోయని సంపత్, అలువాల అనిల్, వోద్దిరాల అశోక్, కర్ర రమేష్, మాతంగి రాజు, బోర్ర వంశీ, నగునూరి రాజు, మాతంగి ప్రవీణ్, బొర్రా శ్రీనివాస్, రాజ సాగర్, బరిగెల ఆంజనేయులు, మా తంగి రాజ్ కుమార్ తో పాటు నాయకులు, అభిమా నులు, తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తను చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుండవు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, నారాయణరెడ్డి, పోడేటి బిక్షపతి, కుమార్ స్వామి, బిక్షపతి, శ్రీనివాస్, రాజు, యుగేందర్, కనక రత్నం, మురళి, రాజేష్, రాజు, కృష్ణ, పరుశురాం, శ్రీకాంత్, అనిల్, మనీష్ గౌడ్, రమేష్, రాజేష్, దినేష్, శ్రీధర్ గౌడ్, మహిళా నాయకురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

-- అంబేద్కర్ కూడలి వద్ద.....

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షుడు పుల్ల కొమురయ్య మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు విభాగాల అభ్యున్నతి వైపు జగ్జీవన్ రామ్ చేసిన అలిసిపోని ప్రయత్నాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మాట్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్, మాజీ ఎంపిపి రమేష్, మాజీ సర్పంచ్ సమ్మయ్య, శోభన్ బాబు, జనార్ధన్, ఐలయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, పున్నం చందర్, కుమారస్వామి, నవీన్, శ్రీధర్, రమేష్, రవితేజ, సుధీర్, మాధవ్, సన్ని, వివేక్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బోయినిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెన్నెల రమణా రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనకయ్య, మాజీ సర్పంచ్ సొంబ లక్ష్మి రాజ్యం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లు బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అంతకు ముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సమీకృత మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, ఎంపీడీవో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి


**-- జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

బాబు డాక్టర్ జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతిలో పుట్టిన గొప్ప నేత అని, స్వతంత్ర సమరయోధుడిగా మొట్టమొదటి భారత దేశ ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోడేటి అనిల్, గొట్టి హర్షవర్ధన్, అరవింద్, హరికృష్ణ, మహేష్, ప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**-- మున్సిపల్ కార్యాలయంలో....**

దళిత తొలి దేశ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో యంగెస్ట్ మినిస్టర్ గా ఉన్న ఆయన 1971 లో భారత పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా సమర్థవంతంగా పని చేశారని, వ్యవసాయ మంత్రిగా పనిచేసిన ఆయన హయాంలో దేశంలో హరిత విప్లవం తీసుకు రావడంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్ రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, వార్డు ఆఫీసర్లు రాజు, రామరాజు, మధుకర్, తిరుపతి, మాధవ్ లతో పాటు ఉస్మాన్ పాషా, పోడేటి రాజేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, ఎండి. ఖాలీద్ హుస్సేన్, మాదుగుల ఒదెలు, మేకల తిరుపతి, సమ్మయ్య, రాజలింగం, శ్రీనివాస్, చంద్రశేఖర్, లక్ష్మణమూర్తి, వెంకటరాజం, మధు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


# హుజురాబాద్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

భారత మాజీ ఉపరాష్ట్రపతి, స్వాతంత్ర సమరయోధులు, స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మన దేశానికి చేసిన సేవలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన తెగువ గురించి స్మరించుకున్నారు. జగ్జీవన్ రామ్ చూపిన బాటలో నేటి యువత నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు మట్టెడ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,



హుజూరాబాద వార్త



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో సురకాని



మల్లేశం మరణించారు. వారి కుటుంబానికి బోయినిపల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు గుంటి తిరుపతి, యువజన సంఘం అధ్యక్షుడు గుంటి శేఖర్ ఆధ్వర్యంలో రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసి నివాళులు అర్పించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల సంఘం, యూత్ సభ్యులందరు పాల్గొన్నారు.

# సీతారాములకు బంగారు పుస్తెలు బహుకరణ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా



సీతారాములకు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం సింగిల్ విండో చైర్మన్ కట్టంగూరి శ్రీకాంత్ రెడ్డి నిహారిక దంపతులు రూ. 25 వేల విలువ గల మూడు గ్రాముల పుస్తెలను ఆలయ ఈవో కందుల సుధాకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి దంపతులకు స్వామివారి ఆశీర్వచనం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎక్కేటి సంజీవ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, మొగిలి, అంజన్న, వెంకట రమణ, ఆంజనేయులు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ను సన్మానించిన జర్నలిస్టులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన ఇంగిలే రామారావు ని శనివారం సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ యూసుఫ్, అంకూస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఫజల్ రహమాన్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన మిత్రుడు ఈరోజు దేవస్థానం చైర్మన్ గా ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# పోరాటాలతోనే సింగరేణి కొత్త గనులు

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:



పోరాటాలతోనే సింగరేణిలో కొత్త గనులు వస్తాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణిలో కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, లేకుంటే కార్మికులకు ఉద్యోగ భద్రత కు ముప్పు ఏర్పడుతుందని, కొత్త గనులు రావడం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2వ ఇంక్లయిన్లో జరిగిన గేట్ మీటింగ్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2015లో బొగ్గు గనుల జాతీయకరణ చట్టాన్ని ఎంఎండిఆర్ చట్టంగా మార్చడం వల్ల సింగరేణికి కొత్త గనులు రావడం లేదని ఆయన తెలిపారు. కొత్త గనులు రావాలంటే ఈ చట్టం వల్ల సింగరేణి వేలం పాటలో పాల్గొని దక్కించుకుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరదని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి అవకాశం ఇవ్వకుండా సంస్థకు చెందిన నాలుగు గనులను వేలం పాటలో పాల్గొనీయకుండా ప్రైవేటు వారికి అవకాశం కల్పించిందని ఆయన ఆరోపించారు. కోయ గూడెం ఓసిపిని లిక్కర్ స్కాం నిందితుడు ప్రసాద రావుకు, సత్తుపల్లి ఓసిపిని కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ యాజమాని శ్రీనివాస రావుకు వేలం పాటలో దక్కే విధంగా కేసిఆర్ ప్రభుత్వం వ్యవహరించి సింగరేణికి గనులు రాకుండా అడ్డుకుందని ఆయన ఆరోపించారు. ఇంకా రెండు గన్నులైన తాడిచెర్ల 2వ గని, భూపాలపల్లి ఏరియాలోని వెంకటాపురం గనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రానందున అవి నిలిచి పోయాయని, వాటిని కూడా కేంద్రం వేలంలో పాల్గొని సింగరేణి తీసుకోవాలని అంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం, సింగరేణిలో యూనియన్ మారి నందున ఎఐటియుసి యూనియన్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి ప్రైవేటుకు ఇచ్చిన గనులను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సంస్థకు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కోరడం జరిగిందని, అదేవిధంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కూడా విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న కొత్త గనులను ప్రైవేటుకు ఇవ్వకుండా సింగరేణికి ఇచ్చే విధంగా ఒత్తిడి తేవాలని, లేకుంటే వేలం ద్వారా సింగరేణికి కొత్త గనులు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త గనులు సింగరేణికి రాకుంటే సంస్థ మూత పడుతుందని, ఉద్యోగ భద్రత ఉండదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణిలో 67 వేల మంది కార్మికులు ఉంటే ప్రస్తుతం 40 వేల మంది కార్మికులు ఉన్నారని, 27 వేల మంది కార్మికులు తగ్గారని, కొత్త గనులు రాకుంటే ఇంకా తగ్గుతారని, ఇంకా ఇరవై ముప్పై ఏళ్ల పాటు పని చేయాల్సిన యువ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువవుతోందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ రక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మార్చి 7న సి అండ్ ఎండితో జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం మినిట్సు విడుదల చేయడం జరిగిందని, దాని ప్రకారం సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ , కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు మాట్లాడగా, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, సిర మల్లికార్జున్, గండి ప్రసాద్, ఎస్.వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు, పొన్నాల వెంకటయ్య , కారంపూడి వెంకన్న, మానాల శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, బండి మల్లేష్ తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త

### 11వ డివిజన్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కృష్ణా నగర్లో శనివారం ప్రారంభించారు. యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, తాజా మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ హాజరు కాగా, ఆమె చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మద్దెల రాజేష్, కందనూరు రామస్వామి, విజయ లక్ష్మి సారమ్మ, దుర్గమ్మ, రజిత, శేఖర్ తదితరులున్నారు.

### కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

-ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ డిమాండ్

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



వేసవిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఫిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఉద్యోగులను శనివారం ఉదయం షిఫ్ట్లో కలిశారు. ముందుగా గని సైట్ ఆఫీస్ వద్ద భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వేసవి తాపంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, క్యాంటీన్ రెస్ట్ హాల్, ఇతర రూములలో కూలర్లు ఏర్పాటు చేయాలి, బ్లాస్టింగ్ సెక్షన్ ఉద్యోగులతోపాటు ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తున్న కార్మికులందరికీ గొడుగులు సరఫరా చేయాలని, అన్ని పని స్థలాల్లో తుంగ గడ్డి కప్పిన టెంపరరీ షెల్టర్లు ఏర్పాటు చేసి రంజన్లు కూడా పెట్టించాలని డిమాండ్ చేశారు. మొన్నటి వరకు లంచ్ ట్రెం వరకు యాజమాన్యం సరఫరా చేసిన విఎస్ఆర్ కంపెనీ మజ్జిగ ప్యాకెట్లు బదులుగా, నాగార్జున కంపెనీ ప్యాకెట్లను పంపిణీ చేయగా, జిఎం సుధాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, గని మేనేజర్ డి.రమేష్లకు ఉద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, సంజీవ్, మదార్, సతీష్ కుమార్, పులి రాజు, ఆనంద్, శంకర్, రాజన్న, సమ్మయ్య, చంచు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర సమర యోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండభారత వనికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని వారి సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ ఎంపీటీసీలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ పదాల రాజు రెడ్డి రజినీకాంత్ రాచర్ల రాకేష్ తాళ్లపల్లి సునీల్ నాగపురి రవి తీర్థాల వీరయ్య రాచర్ల ప్రభాకర్ రాచర్ల ఓదెలు రాచర్ల రాజేశం రాచర్ల సారయ్య కొండ్ర లక్ష్మణ్ మాట్లా కుమార్ రేగుల సదానందం తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుని కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన ఉపాధ్యాయులు బాలసాని సత్యం కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. విద్యా రంగంలో చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని భావించిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి విరాళంగా సేకరించిన 3లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ మేరకు శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ చేతుల మీదుగా ఉపాధ్యాయుడు బాలసాని సత్యం కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మనాలీ ఠాకూర్ మాట్లాడుతూ బాలసాని సత్యం లాంటి గురువులు ప్రతి తరం విద్యార్థులకు దారి చూపే దీపస్తంభాలు, వారి సేవలను మరువలేం, వారి కుటుంబానికి ఏ అవసరం వచ్చిన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులున్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని దేశానికి ఆయన సేవలు మరువలేనివని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

- పెద్దపల్లి ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్న బియ్యం అందించడం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు అన్నారు మండల కేంద్రంతో పాటు శనివారం మడిపల్లి కాలనీ, పెగడపల్లి, గంగారం, తారుపల్లి, మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లి, మరియు ఇదులాపూర్ గ్రామాల్లో ఈ.జీ.ఎస్, సి.ఆర్.ఆర్, ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్.డి.ఎఫ్ నిధుల ద్వారా 1 కోటి 72 లక్షల ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు అలాగే అనంతరం సన్న బియ్యం పేదలకు అందించే కార్యక్రమం నిర్వహించారు.పంపిణీ చేసిన సన్నబియ్యంతో వంటలు వండి లబ్ధిదారులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారుఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాలకు సన్న బియ్యం అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం బియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందించేదని బిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే 9 నిత్యవసర సరుకులు పంపిణీ ఆపివేశారని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే సన్న బియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందివ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, తాసిల్దార్ జగదీశ్వర రావు, డిప్యూటీ తాసిల్దార్ శంకర్ ,ఎంపీడీవో పూర్ణచంద్రరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సబ్బని రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులా మనోహర్ రావు, దేవందర్ రావు, కరుణాకర్ రెడ్డి, బంగారు రమేష్, అల్లం దేవందర్, మాదాసు సతీష్, రానవేనా శ్రీనివాస్, సజ్జు,కాలీమ్, కొత్తూరు మండయ్య, మోహన్, సోన్నాయి టెంకం శివ, క్రాంతి, రావి సదందనం, సునీల్ రావు, సాయి,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి

### కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర.. ప్రభాతవార్త** గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై. మధురానగర్ నుండి గంగాధర మండల కేంద్రం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే ప్రారంభించారు. గంగాధర మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని యువత సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని, ఎస్సీ సబ్ ప్లాన్ను అమలు చేసి గ్రామాల్లో దళిత కాలనీలను అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. గత పదేండ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం



కృషిచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వెలిచాల తిర్మల్ రావు, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, రోమల రమేష్ , దోమకొండ మల్లయ్య, ద్యావ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, గంగాధర శంకర్, లింగాల దుర్గయ్య, ద్యావ సంజీవ్, గంగాధర శ్రీకాంత్, గంగాధర రమేష్, చిలుముల రాజయ్య, గంగాధర రఘు, శనిగరపు నరేష్, తాళ్ళ శ్రీనివాస్, తాళ్ళ స్వామి , తాళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రావుజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి అంజయ్య వార్డ్ ఆఫీసర్లు మెప్మా ఆర్పీలు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు

## మచ్చలేని మనిషి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి శాసనసభ్యులు మచ్చలేని మనిషి అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు పీపుల్స్ పల్స్ నిర్వహించిన సర్వేలో దళిత ఎమ్మెల్యేల పనితీరులో రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలవడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వ్యక్తిగతంగా ఆయనకి కోలుకోలేని ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో కుటుంబం



కన్నా నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్దే మొదటి ప్రాధాన్యత అంశంగా భావించి నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారన్నారు. తన దుఃఖాన్ని గుండెల్లోనే దిగమింగుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో జెట్ స్పీడ్ తో తీసుకెళ్తూ, ఎందరో అభాగ్యుల కంటనీరు తుడుచు కుంటూ ఇంటి పెద్ద కొడుకులా ఓదార్పు అందిస్తున్న మనసున్న నాయకుడన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని రాబోవు రోజుల్లో వారి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా మ్యాక లక్ష్మణ్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 14న జరిగే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శనివారం ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు మ్యాక లక్ష్మణ్ నునియమించారు, ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి మారంపల్లి లక్ష్మణ్, ముద్దమల్ల స్వామి, ప్రధాన కార్యదర్శిగా మల్యాల ఈశ్వర్, సంయుక్త కార్యదర్శిగా చిట్యాల రాజయ్య, శనిగారపు తిరుపతి, మోత్కుల నరసయ్య, తోడేటి బాబు, ప్రచార కార్యదర్శిగా మిట్టి శ్రీను, దొనకొండ రమేష్, నక్క అనిల్, తోపాటు మరో నలుగురు ముఖ్య సలహాదారులుగా నియమించినట్లు ఎంఆర్పిఎస్ నాయకులు నలువాల సంజీవ్ తెలిపారు,

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్

మల్యాల, ప్రభాతవార్త

దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, శనివారం మల్యాల క్రాస్ రోడ్ వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి117 వ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, అంతేకాకుండా మండలం లోని వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ ఎమ్మార్పిఎస్ నాయకులు కూడా జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, నాయకులు దారం ఆది రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి,



జనగాం శ్రీనివాస్, బద్దం తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మేక లక్ష్మణ్, నలువాల సంజీవ్, శనిగరపు తిరుపతి, మల్యాల ఈశ్వర్, సాగర్, చిన్న దుర్గయ్య, మోత్కుల నరసయ్య, అజారుద్దీన్, మిట్టపల్లి దశరథం, నక్క రాజన్న, గుడిసె రవి పాల్గొన్నారు

## చారిత్రాత్మక కట్టడాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

### ఫాదర్ నాగోతు వినోద్ కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త** నేటి ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థులకు చారిత్రాత్మక కట్టడాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ అన్నారు ఈమేరకు పాఠశాల విద్యార్థులతో రామప్ప ఆలయాన్ని సందర్శించగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఆనాటి దేవాలయాల కట్టడాలు ఆనాటి శిల్పకళ నైపుణ్యము తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు ఇంత అద్భుత కట్టడం ప్రపంచంలోనే అరుదైన కట్టడం అని విద్యార్థులకు సూచించారు ఆలయానికి సంబంధించిన చరిత్ర విద్యార్థులకు పూర్తిస్థాయిలో వివరించారు తమ పాఠశాల నుండి విద్యార్థులను అన్ని రంగాలలో ప్రావిణ్యత కళ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్మ మాజీ కోశాధికారి కురుమాచలం రత్నాకర్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలి

### ఐసిడిఎస్ సిడిపిఓ నర్సింగరాణి

చొప్పదండి ప్రభాతవార్త,



అర్హులైన వారు అంగన్వాడి సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగరాణి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని గాంధీ నగర్ అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సభ నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తామని అన్నారు గర్భిణీ స్త్రీలు పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకుంటే వారిలో ఎదుగుదల ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలను ఘనంగా చేశారు వారు పండంటి బిడ్డకు జన్మనివ్వాలని వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్రభుత్వాసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ ఏఎన్ఎం నల్లల పుష్పలత ఆశ వర్కర్లు పద్మ వనజ వసంత సుమలత అంగన్వాడి ఉపాధ్యాయులు గొలిపెల్లి లలిత కడారి దేవమని సుద్దాల సుశీల పలువురు తల్లులు పాల్గొన్నారు

## అంగన్ వాడి లో పోషణ అభియాన్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ అంగన్వాడి సెక్టార్ పరిధిలోని చొప్పదండి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు పిల్లలు తీసుకోవలసిన ఆహారపు జాగ్రత్తలు అలవాట్లు పౌష్టికాహారము దాని విలువ తదితర అంశాలపై అవగాహన పరిచారు అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలను చేశారు వారు వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు పౌష్టికాహారాన్ని తీసుకుంటే సుఖప్రసవం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు పిట్టల కోమల దండే మల్లేశ్వరి టీ స్వరూప గుండేటి లావణ్య బి రజిత కే సుజాత భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- క్రికెట్ జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు**

వేములవాడ, ప్రభాతవార్త.





క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, నైపుణ్యం గల క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం నుంచి, తన నుంచి సహాయ, సహ కారాలు ఉంటాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించి ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ద్వారా మారే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎన్నికలకు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు వేములవాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.

## వేములవాడ వార్త

### ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను చందుర్తి మండల తాహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి తహసిల్దార్ శ్రీనివాస్ పూలమాలను వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత, ఆర్ ఐ లు మహేందర్,శ్రీనివాస్, నవీన్ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు, అలాగే మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ సురేందర్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### రాజన్నను దర్శించుకున్న జిల్లా జడ్జి, ఇండోమెంట్స్ అడిషనల్ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను సిద్దిపేట జిల్లా జడ్జి సాయి రమాదేవి, ఇండోమెంట్స్ అడిషనల్ కమిషనర్ కె.జ్యోతి శనివారం దర్శించుకున్నారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారిని ఆలయంలోకి అర్చకులు స్వస్తి వేదోక్త స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో వినోద్ లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్లు, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

### రాజన్న గోశాల, అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు మదికంటి సృజన్ స్వాతి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి గోశాలకు ఒక లక్ష రూపాయలు, అన్నదానం ట్రస్ట్‌కు 1.50లక్షల రూపాయలు, స్వామివారికి 63వేల 638 రూపాయలు మొత్తం 3లక్షల 13వేల, 683 రూపాయల చెక్‌ను ఆలయ ఈవో వినోద్ రెడ్డికి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అకౌంట్స్ అధికారి ఆగం రావు ఉన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు పాటు పడదామని పేర్కొన్నారు.. నేటి యువత వారి జీవితాలను తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు పోవాలన్నారు.. గతంలో నుండి ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం జరుగుతుందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని తెలిపారు.. పది సంవత్సరాలుగా పడవ పడ్డా మరి పెల్లి రిజర్వాయర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వచ్చే వర్షాకాలంలో మరిపెల్లి రిజర్వాయర్లో నీటిని ఆపే విధంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.. రిజర్వాయర్లో నీటి నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతంలోని సాగునీటికి త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండయని అన్నారు..గతంలో రైతులు రోడ్ ఎక్కుతాయ్ గాని నీటి విడుదల చేసే పరిస్థితి ఉండేదని.. కానీ ఒక రైతుబిడ్డగా ప్రజా ప్రభుత్వంలో రైతులు రోడ్డు ఎక్కాక మునుపే నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు..

### బిజెపి ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

చందుర్తి,ఏప్రిల్ 05: ప్రభాతవార్త:



నేడు ఆదివారం నిర్వహించే బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, వేడుకల కన్వీనర్ సిరికొండ శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అనతి కాలంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందన్నారు.పార్టీ అభివృద్ధిలో తోడ్పాటు అందించిన కార్యకర్తలను అభినందిస్తూ ఆవిర్భావ వేడుకల్లో కార్యకర్తల ఇంటిపై బీజేపీ జెండా ఎగరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్, నాయకులు సిరం తిరుపతి,అంబాల శ్రీకాంత్, పేరుక గంగరాజు, పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కొండాపూర్‌కు చెందిన ఒకరు ఆర్మీకి, మరొకరు ఇండియన్ నేవికి ఎంపిక

కోనరావుపేట, ప్రభాతవార్త.



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పోశవేణి అభినయ్ ఇండియన్ ఆర్మీ ఉద్యోగానికి, గొల్లపల్లి వివేక్ వర్ధన్ గౌడ్ భారత నౌకాదళం ఉద్యోగానికి ఎంపిక య్యాడు. పోచవేణి ఎల్లయ్య జ్యోతి దంపతులు కుమారుడు పోశవేణి అభినయ్ హైదరా బాద్‌లో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతూ ఉద్యోగ ప్రయత్నం చేయగా ఆర్మీకి ఎంపికయ్యాడు. గొల్లపల్లి దేవ రాజు లత దంపతుల కుమారుడు వివేక్ వర్ధన్ గౌడ్ హైదరాబాద్‌లో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతూ ఉద్యోగ ప్రయత్నం చేసి ఇండియన్ నేవికి ఎంపికయ్యాడు. ఒకే గ్రామం నుంచి ఇద్దరు సెలెక్ట్ అవ్వడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించి, సన్మానం చేశారు.

### సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

కోనరావుపేట, ప్రభాతవార్త.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కోనరావుపేట మండలానికి 35లక్షల నిధులు మంజూరు కాగా, అందులో నుంచి మండల కేంద్రంలో శనివారం 5లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోనరావుపేట మండలానికి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, గోపాటి సురేందర్, ఎండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి జింక వెంకటి, బిజెపి కార్యవర్గ సభ్యులు పాక మహేష్, బూత్ అధ్యక్షులు బోయిని నరసయ్య, కనపర్తి మాజీ సర్పంచ్ బాపు రెడ్డి, పల్లిముక్త మాజీ సర్పంచ్ చిన్నా అనిల్, బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్, బెంద్రం శ్రీనివాస్, ఎగ్గే మల్లేశం, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు అభిషేక్ శ్రీను, మాదాసు రాజేశం తదితరులున్నారు.

# దళితుల ఆకలి తీర్చిన మహనీయుడు జగ్జీవన్‌రావు

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

మంథని రూరల్ ప్రభాతవార్త : మహనీయులకు కులాలు మతాలు పార్టీలు ఉండవనీ అదేవిధంగా దళితుల ఆకలి తీసిన మహనీయునిగా బాబు జగ్జీవన్ రావు నిలుస్తారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు . శనివారం దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అనుసరించి దళితుల ఆకలి తీర్చాడని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా మనకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడనీ అన్నారు. ఈ మాసం మహనీయుల మాసమని, గత ఏడాది మహనీయుల దీక్ష తీసుకోవడం జరిగిందని, ఈసారి కూడా ఈ నెల 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి వరకు దీక్ష తీసుకోవడం జరుగుతుందని, బహుజనులు డ్రెస్‌కోడ్‌తో దీక్షలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయుల చరిత్రను తెలుపాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా



బలహీనవర్గాలపై ఉందన్నారు. కార్యక్రమం బిఆర్ఎస్ నాయకులు శంకర్ లాల్, శంకర్ గౌడ్ ,అరెపెల్లి కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన హైకోర్టు న్యాయవాది ఇనుముల

మంథని రూరల్ ప్రభాతవార్త:



భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన స్వాతంత్ర సమర యోధుడు స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని మంథనికి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం హైకోర్టు ప్రాంగణంలోని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు అనుముల జగన్, ఇతర సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ బీహార్ రాష్టంలో పుట్టి తన జీవిత కాలం అంతా స్వాతంత్ర సమర యోధుడిగా అణగారిన వర్గాల నేతగా, కుల రక్కసి నిర్మూలన కోసం పోరాడి వ్యక్తి అన్నారు. స్వాతంత్ర సమర యోధుడిగా వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడువాలని, అయన ఆశయ సాధన కోసం న్యాయవాదులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు అనుముల జగన్, ఉపాధ్యక్షులుజి. రాజేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు ఖాజా విజరత్ అలీ, ఎన్. ఇంద్రసేనా రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎన్. అనిరుద్ ,కోశాధికారి పి. పాపయ్య , క్రీడా సాంస్కృతిక కార్యదర్శి పి. రాములు, అసోసియేషన్ మహిళా కార్యవర్గ సభ్యులు ఎన్. టి. లావణ్య, ఇతర కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ న్యాయవాది, టి జి. ఆర్. టి. సి, స్టాండింగ్ కౌన్సిల్ పనకంటి సతీష్ కుమార్, అంబేద్కర్ న్యాయవాదులు మాచిడి సుధీర్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామం లో శనివారం రోజు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు గ్రామ ప్రజలు, రేషన్ బియ్యం లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని లద్నాపూర్ గ్రామంలోనీ రేషన్ షాప్ లో ఈ పథకాన్ని ప్రారంభించారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి నాయకులు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలను విస్మరించారని వారి బాగోగులు పట్టించుకోని ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా చేయడమే అని అన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంనానికి నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మొన్నటి మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం సంతోష కరంకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను భాగంగా అన్ని నెరవేర్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుందని ,పది సంవత్స రాలు అధికారంలో ఉండి ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేని చేతగాని ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరోజు కూడా ప్రజల పక్షాన ఆలోచించలేదన్నారు. గెలిచిన సంవత్సరంలోపే ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారుప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందన్నారు. అలాగే బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి సహాయం అందేలా అధికా రులను కఠినంగా పర్యవేక్షించమని అధికారులను కోరుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డబాపు, మాజీ ఉమ్మడి ముత్తారం సర్పంచుల ఫోరం అధ్యక్షులు బోల్లపెల్లి స్వామి గౌడ్, మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి రాజేశం గౌడ్, తొట్ల మదనయ్య, ఎస్కే జమీల్, మెడగొని రామ్ చందర్, వేముల సత్యం, తాటి శ్రీనివాస్, పొన్నం సత్యం, తాటి శ్రీనివాస్, గండి ప్రవీణ్, పెద్దపెల్లి వెంకట స్వామి, తొట్ల సాగర్ ,పొన్నం రాయమల్లు, గాజు రఘుపతి, పులి సాయి, తాండ్ర ప్రవీణ్, ఎస్. కె అలీ, నరివెద్ది రాములు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

కొనరావుపేట, ప్రభాతవార్త. పట్టుదల నిండిన ఆత్మ విశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను కొనరావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత పార్లమెంట్‌లో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా పని చేసి దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఆయన ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిర్యాల్‌కర్ బాలాజీ, జిల్లా కౌన్సెల్ మెంబర్ గొట్టే రామచంద్రం, గోపాటి ఉరేందర్, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి జింక వెంకటి, బిజెపి కార్యవర్గ సభ్యులు పాక మహేష్, బూత్ అధ్యక్షులు బోయిని నరసయ్య, కనపర్తి మాజీ సర్పంచ్ బాపు రెడ్డి, పల్లిముక్త మాజీ సర్పంచ్ చిన్నా అనిల్, బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్, సందేవేణి రాజు, సిరిసిల్ల వంశీ, మోత్కు మోహన్, నేరెళ్ల లింబయ్య, అబ్బసాని రాములు, పని మల్లేశం, బెంద్రం శ్రీనివాస్, దుర్గం తిరుపతి, తిరుపతి, భాస్కర్, ఎగ్గే మల్లేశం, శ్రీను, మాదాసు రాజేశం తదితరులున్నారు.



# మంథని వార్త

## ప్రభుత్వ ఆలోచన విధానాలు భేష్

– తిరుపతి యాదవ్

నాగేపల్లిలో ఉచిత సన్న బియ్యం పంపిణీ

రామగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని శనివారం రోజు రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో ఈ పథకాన్ని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సామాన్య మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడం కోసం ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సద్దయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏల్లె రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోలపు సంతోష్ ,మాజీ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ బర్ల శ్రీను, మాజీ జడ్పీటీసీ గంటా వెంకట రమణ రెడ్డి, పుప్పాల సంపత్, గొర్రె నరేష్ ,బాద్రపు శ్రీను, సోము ,పిల్లి కనుకయ్య, పొన్నం రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్, లీదీ. చంద్ పాషా, మాటేటి మహేష్, మరియు గ్రామ పెద్దలు, గ్రామపార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి పరామర్శ

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ ప్రమాదవశాత్తు గాయపడటంతో శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తే చంద్రమోళి దాసరి శివ అనవేన రాయమల్లు అంకతి రాజేందర్ నేదురు సురేష్ ఊదరి రవీందర్ ఇల్లందుల సంజీవ్ అంకతి కుమార్ బర్పటి కొమరయ్య బొంతల రవి తాళ్లపల్లి రాజు గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో జై బాపు జై బీమ్ జై సంవిదాన్

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని మంగళపల్లి, సుద్దాల గ్రామాల్లో జై బాపు, జై బీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో ఆర్డినేటర్ గడ్డం నర్సయ్య హాజరై మాట్లాడుతూ మహాత్మ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరరిక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్ పెంచడం కోసం అసెంబ్లీలో తీర్మాణించడం, వర్గీకరణ తీర్మాణం కూడా ఆమోదించడం చాలా గొప్ప నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్ నాగరాజు, భూషణం, అజీమ్, వాల్య నాయక్, రాంచంద్రం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె రుక్మిణి, నాలుక సత్యం, కర్రోళ్ల బాస్కర్, గ్రామ అధ్యక్షులు బాలరాజ్, నీరటి సంజీవ్ తదితరులున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ -ప్రజా పాలన ప్రభుత్వంలో అందరికీ లబ్ది

గొల్లపల్లి ప్రభాతవార్త :



పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. రేషన్ కార్డుదారులకు ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీని ప్రారంభించగా గొల్లపల్లి మండల కేంద్రంలోని గాజంగి రాజేశ్వరి రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు దారులకు ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని ప్రజాపాలన ప్రభుత్వంలో రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. రేషన్ డీలర్లు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలు తమకు తెలుసని వారి సమస్యలు పరిష్కరిస్తామని గౌరవ వేతనం అందిస్తామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా 6 గ్యారంటీలలో భాగంగా ఇప్పటికే మూడు గ్యారెంటీలు అమలు చేశామని గృహ వినియోగదారులకు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ ,గ్యాస్ సిలిండర్ 500 రూపాయల కు అందించటంతో పాటు, మహా లక్ష్మి లకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తు న్నామన్నారు. ఆరు గ్యారంటీలలో మిగిలిన పథకాలు ఒక్కొక్కటిగా మిగతా పథకాలు కూడా అమలు చేసి తీరుతామని అన్నారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన జగ్జీవన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విల్ సప్లై అధికారి నిత్యానంద్, తహసిల్దార్ వరందన్, డిప్యూటీ తహసిల్దార్ వినోద్, ఆర్ ఐ జీవన్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నర్సాపురం రవీందర్, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, నాయకులు, కట్ట లక్ష్మణ్ ,కస్తూరి హరికిరణ్, గురజాల బుచ్చిరెడ్డి తాడూరి సత్యనారాయణ, జెరిపోతుల కొమరయ్య ,నేరెళ్ల మహేష్, ఒర్సు విజయ్ ఇతర నాయకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

### సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఎండపల్లి మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం



మీడియాతో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,. పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చరిత్రత్మకమని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి



ధన్యవాదాలు తెలియజేస్తున్నమని, తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి తాసిల్దార్ రవికాంత్, పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజున భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118.వ జయంతిని దళిత సంఘాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లవుడియా రూప్లానాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణ, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కాంపెల్లి చంద్రశేఖర్, కాంపెల్లి రాజేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్, దళిత సంఘాల నాయకులు దేవి లక్ష్మి రాజం, దేవి నళినీకాంత్, ఒరేం చిరంజీవి, సుంచు మల్లేశం, ఎదుల్ల అంజయ్య, దేవి కిషోర్, గాజుల లక్ష్మణ్, కాంపెల్లి రాజేశ, సొగల సతీష్, తాళ్ళ తిరుపతి, కొత్తూర్ మల్లేశం, బొల్లి సూర్య చరణ్, జెరిపోతుల శ్రీకాంత్, బోయిని రాజు, తాళ్ళపెల్లి మల్లేశం, సాతరాజుల సుమన్, కాంపెల్ళి రమేష్, కాంపెల్లి మల్లేశం, సుంచు అఖిల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మొహమ్మద్ ఆశ్రాఫ్ ఆలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంసని ఎల్లయ్య, దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను గొల్లపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెంగలాపూర్, దమ్మన్నపేట గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ఆయన చిత్రపటానికి, మండల కేంద్రంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన ఆయన పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో జగ్జీవన్ రామ్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మాజి ఎంపీపీ నక్క శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ కాన్పెల్లి హ్యాన్మాండ్లు, పంచాయతీ కార్యదర్శులు విజయ్, వెంకటేష్, బల భక్తుల కిషన్ , ఎద్మల మల్లారెడ్డి, బొంకంటి రవి, రంగు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, అంగన్వాడి టీచర్ సైండ్ల రజిత, లత తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## బుగ్గారం ముస్లిం కమిటీ అధ్యక్షునిగా ఎండి అబ్దుల్ రహమాన్

బుగ్గారం ప్రభాతవార్త 5జగిత్యాల:



బుగ్గారం మండల కేంద్రంలో నూతన ముస్లిం కమిటీ అధ్యక్షునిగా ఎండి అబ్దుల్ రహమాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా ఉపాధ్యక్షునిగా ఎండి ముజ్జు ప్రధాన కార్యదర్శిగా ఎండి ఫైజాన్ క్యాషియర్ గా ఎండి మున్వర్ షరీఫ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యదర్శులుగా ఎండి బాబర్ ఎండి యాసీన్ కార్యవర్గ సభ్యులుగా ఎండి రఫీక్ ఎస్.కె జుబేర్ ఎండి అక్రమ్ ఎండి అజ్జు ఎస్.కె కలీం తదితరులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్ షరీఫ్ రహమాన్ ఇస్మాయిల్ జలీల్ రహమాన్ హైమాద్ జాఫర్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారినా జిపి దుర్వినియోగం పరిష్కారంమేది

బుగ్గారం ప్రభాతవార్త:


జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కోటికి



పైగా నిధుల దుర్వినియోగంపై అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టి.జీవన్ రెడ్డి బాదినేని రాజేందర్ లే బాధ్యత వహించాలిలోకాయుక్త తీర్పుకు నాలుగు నెలలు కావస్తోందిజిల్లా కలెక్టర్ ఉత్తర్వులకు నెల రోజులాఅయినా క్రిమినల్ కేసుల నమోదులో చర్యలు శూన్యంఎంపిఓ" నే ప్రభుత్వాన్ని న్యాయస్థానాలను మించిన సుప్రీం కోర్టు మీరెందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించిన "చుక్క గంగారెడ్డి బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన కోటికి పైగా నిధుల దుర్వినియోగం విషయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, బుగ్గారం మాజీ జడ్పీటిసి బాదినేని రాజేందర్ లే పూర్తి బాధ్యత తీసుకొని దోషులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి మొత్తం ప్రజా ధనాన్ని రికవరీ చేయించాలని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి కోరారు. శనివారం ఆయన బుగ్గారం గ్రామస్తులతో, విడిసి బృందంతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ ఉత్తర్వులు జారీ చేసి నెల రోజులు గడుస్తున్నా క్రిమినల్ కేసులు నమోదు చేయించడంలో పంచాయతీ అధికారులు విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆయన పలు అనుమానాలను వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను, అధికార పార్టీని, ప్రభుత్వ యంత్రాంగాన్ని మించిన "సుప్రీం" గా ఎంపీ ఓ అఫ్జల్ మియా బుగ్గారం పంచాయతీ అధికారిఅని ఆరోపించారు. ఒక ఎంపిఓ ఇంతటి దారుణానికి పాల్పడితే ఇక ప్రభుత్వం గానీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, జడ్పీటిసి బాదినేని రాజేందర్ లు మౌనం పాటించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీనికి కారకులు ఎవరో మీరే అర్థం చేసుకోవాలని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల ప్రదీప్, కొత్తూరి బాబు, అరెల్లి లక్ష్మీ రాజం, బొమ్మేన స్వామి, పోనగంటి రాజయ్య, ఇరుగురాల భూమేష్, గుడివందుల లక్ష్మణ్, ఆటో స్వామి, బొమ్మేన పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# నేటి యువతకు స్ఫూర్తి జగ్జీవన్ రామ్

## నవభారత నిర్మాణంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర

కరీంనగర్,ప్రభాతవార్త:



స్వాతంత్ర పోరాటంలోనూ నవభారత నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించిన సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జగ్జీవన్ రామ్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ ృ కిరణ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న వయసులో కేంద్ర మంత్రివర్గంలో అనేక పదవులు చేపట్టిన బాబు జగ్జీవన్ రామ్ భారత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. చదువు ద్వారానే జగ్జీవన్ రామ్ అంతటి కీర్తి సంపాదించారని, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. ముఖ్యంగా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతి బాపూలే, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను




నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఇందులో భాగంగానే రిజర్వేషన్లను పెంచాలనే డిమాండ్ కేంద్రం వద్ద బలంగా వినిపిస్తున్నామని అన్నారు. బలహీన వర్గాలు అభివృద్ధి చెందేలా 6 గ్యారంటీల అమలుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతూ ఉందని తెలిపారు. రానున్న అంబేద్కర్ జయంతి, జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ మహనీయులకు నివాళులర్పించాలని కోరారు. చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో, నవభారత నిర్మాణంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. చిన్న వయసులో కార్మిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి కీలక చట్టాలను అమలు చేశారని గుర్తు చేశారు. రక్షణ మంత్రిగా ఆయన సేవలు వెలకట్టలేనివని తెలిపారు. జగ్జీవన్ రామ్ మార్గంలో పయనించిన ఆయన కూతురు మీరా కుమారి ప్రత్యేక తెలంగాణ బిల్లులో తన వంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల వైపు నిలబడిన జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన ఇందులో భాగమేనని తెలిపారు. దళితుల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉందని అన్నారు. జిల్లాలో దళితుల సమస్యలపై ముందుండి పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ చిన్న వయసు నుండి చదువుపై శ్రద్ధ పెట్టిన బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో కీలక పదవులు చేపట్టారని గుర్తు చేశారు. చదువు ద్వారానే ఆయనలో ప్రశ్నించే పోరాడే తత్వం వచ్చిందని తెలిపారు. 50 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పాటు పార్లమెంటేరియన్ గా ప్రజాసేవ చేశారని అన్నారు. వ్యవసాయ, నీటిపారుదల, రక్షణ, రైల్వే శాఖ మంత్రిగా వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. మహిళలు చదువుకోని రోజుల్లో తన కుమార్తె మీరా కుమారిని చదివించారని అన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మీరా కుమారి లోక్ సభ మహిళ మొదటి స్పీకర్ గా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు. పేద విద్యార్థుల సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడూ శ్రద్ధ చూపుతూనే ఉందని అన్నారు. చదువుతోనే సమాజంలో సమానత్వం వస్తుందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి, భారత అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ పోరాటం గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల వారి హక్కులను ఆయన కాపాడారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికారని అన్నారు. అంతకుముందు ఈనెల 14న నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ర్యాలీకి సంబంధించిన పోస్టర్ నీ ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న ఐదుగురు దంపతులకు వివాహ ప్రోత్సాహక బహుమతి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి కళాబృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, ఎస్సీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### -ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మనమంతా మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు, తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయన జీవితంలో అంటరాని తనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవీ వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు. 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని, అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్‌గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్‌గా, సుదీర్ఘ కాలం



రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ౖచెర్మన్ స్వరూప, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, టిఎన్‌జిఓ అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన సేవలను తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్మరించుకొన్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూ జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని , ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు.

# నేడు రాముని లగ్గం

### - రాజన్న ఆలయానికి భారీగా చేరుకున్న భక్తులు
### - దీపాల కాంతుల్లో వెలుగులీనుతున్న రాజన్న ఆలయం

వేములవాడ, ప్రభాతవార్త.





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నేడు రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కల్యాణాన్ని తిలకించేందుకు జోగినులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయం గెస్ట్‌హౌస్ ముందు పూలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో కల్యాణ తంతు జరుగుతుంది. ఉత్సవాలకు రాజన్న ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. కల్యాణ వేదిక ముందు ఆలయం ప్రధాన రోడ్లపై శామియానాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఉచిత భోజనం, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీకి సిద్ధం చేశారు. రామ కల్యాణానికి లక్ష పై చిలుకు భక్తులు వస్తారని ఆలయ అధికారులు అంఛనాతో ఉన్నారు. కల్యాణ ఏర్పాట్లను ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి సిఐ వీర ప్రసాద్ ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలను నెలకొల్పారు. ఉదయం 11గంటల 50 నిమిషాలకు అబిజిత్ లగ్నం సుముహూర్తంన రాముల వారి దివ్య కల్యాణోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం రథోత్సవం, డోలోత్సవం, వసంతోత్సవం గావిస్తారు. పూర్ణాహుతితో కల్యాణ ఉత్సవాలు ముగుస్తాయి.

## సమసమాజ స్థాపనకోసం తపించిన బాబు జగ్‌జీవన్‌రాం

### - మంత్రి పొన్నం ప్రభాకర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారతదేశంలోని బడుగు, బలహీన వర్గాల అణగారిన ప్రజల కోసం 40 సంవత్సరాల పాటు రాష్ట్ర, కేంద్ర రాజకీయాలలో అలుపెరగని పోరాటాలు చేసిన మహానాయకుడు సమసమాజ స్థాపన కోసం పరితపించిన బాబు జగ్‌జీవన్‌రాం జీవితం మనందరికి ఆదర్శమని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం బాబు జగ్‌జీవన్‌రాం 117 జయంతి సందర్భంగా ఆయన ఇంటికి ఆశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ నేతల సమక్షంలో జగ్‌జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బాబు జగ్‌జీవన్ రాం బీహార్ రాష్ట్రంలోని చాంద్‌వాలో 1908లో జన్మించారని, విద్యార్థి దశ నుండే కుల వివక్షపై ఆయన పోరాడారని, స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోను స్ఫూర్తివంతమైన సేవలు అయన అందించారని, కేంద్రంలో 30ఏళ్ల పాటు వివిధ హోదాలలో పదవులు నిర్వహించారని భారత ఉప ప్రధానిగా పనిచేసి, దేశ బడుగు జీవుల ఆధారణ పొందారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసారు. ఉత్తర భారతంలో బాపూజీగా పేరు ప్రసిద్ధి చెందిన ఆయన దళితుల అభ్యున్నతికి, నిమ్మ జాతుల ఉన్నతికి సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్‌జీవన్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సందానకర్త దొంత రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మటి వెంకన్నలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పేదలకు అండగా నిలబడేందుకు ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



పేదలకు అండగా నిలబడేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం కార్పొరేషన్ 17వ డివిజన్‌లో శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ గొప్ప సంక్షేమ పథకం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందించడం జరుగుతోందని అన్నారు. నిత్యవసర వస్తువుల్లో ముఖ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతగా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోందని, రామగుండం నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి ఈ పథకం ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం ఆయన స్థానిక ప్రజలతో ముఖాముఖి జరిపి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## బదిలీ అనేది ఉద్యోగి జీవితంలో సహజం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



బదిలీ అనేది ఉద్యోగి జీవితంలో సహజమని ఆర్జీ 2 అఫిషియేటింగ్ జీఎం ఎం.రాముడు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా జీఎం కార్యాలయంలో సీనియర్ సర్వే అధికారిగా విధులు నిర్వహించి, ఆర్జీ 3 ఏరియా ఓసిపి 1కు బదిలీపై వెళ్ళుతున్న పి.ఫణీంద్రని జీఎం కార్యాలయంలో అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు, ఏరియాలోని అధికారులు శాలువాలతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఆర్జీ 2 ఏరియాలో ఆయన ఎంతో సమర్ధ వంతంగా పని చేశారని, బదిలీపై వెళ్ళిన చోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహా రావు, డిజీఎం పర్స నల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, డిజీఎం సివిల్ ధనుంజయ, డిజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, జగ్జీవన్ రామ్ దేశానికి రెండు కళ్లలాంటి వారు

సింగరేణి మాదిగ ఉద్యోగుల సంఘం
జనరల్ సెక్రటరీ చొప్పదండి దుర్గాప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ దేశానికి రెండు కళ్లలాంటి వారని సింగరేణి మాదిగ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ చొప్పదండి దుర్గాప్రసాద్ అన్నారు. మహాకవి పోతన కాలనీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి మాదిగ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ చొప్పదండి దుర్గ ప్రసాద్ హాజరై!! బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రాసిన హక్కులని ప్రజలకు అందే విధంగా బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశాడని, ఆయనను భారతదేశపు తొలి ఉప ప్రధానిగా ఎదగడం మన జాతి ఎంతో గర్వకారణమని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలోని నాయకులు అడకాపురం చంద్రమోళి, గద్దల నరసింహ, ఈదునూరి మహేందర్, విజయ్, మంతెన రాజయ్య, శ్రీనివాస్, ప్రసాద్, మొలుగురు సురేష్ తదితరులున్నారు.

## ఎస్సీ కాలనీ లో ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి పాలాభిషేకం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 25 లక్షల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు చిత్రపటానికి పాదాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మా ప్రియాతి ప్రియమైన పెద్దపల్లి ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే విజయ రామారావు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 25 లక్షల రూపాయలు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ఆడపడుచులు విజ్జన్న చిత్రపటం కి పాలాభిషేకం చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ రెడ్డి రజనీకాంత్ నాగపురి రవి తీర్థాల వీరయ్య రాచర్ల రాకేష్. తాళ్లపల్లి సునీల్ మాట్ల కుమార్ కొంగ్ర లక్ష్మణ్ రాచర్ల రాజేశం రేగుల సదానందం రాచర్ల ప్రభాకర్ రాచర్ల ఓదెలు రాచర్ల మల్లయ్య కొంగ్ర సారయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రావుకు ఘన నివాళులు

ప్రభాతవార్త ఎలిగేడు:



దళిత హక్కుల పోరాటయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 118 వ జన్మదిన వేడుకల్ని శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రావు కృషి ఎనలేనిది అన్నారు భారతదేశంలో 50 సంవత్సరాలు రిజర్వేషన్లను పార్లమెంటులో కాపాడుకుంటూ వచ్చిన గొప్ప సామాజికవేత్త జగ్జీవన్ రామ్ అన్నారు పాలకులు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య మాజీ ఎంపీపీ కవ్వం పెల్లి లక్ష్మీ ౹ దుర్గయ్య దళిత నాయకులు బాపయ్య నేతరిపోచయ్య కాంపెల్లి నారాయణ బసంపల్లి శ్రీనివాస్ ఎర్ర శంకర్ లచ్చయ్య సదానందం రవీందర్ సచిన్ రవి శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు కొండ రవి కంపల్లి రాజేశం వద్దూరి శ్రీనివాస్ కొండయ్య నాజర్ సంపత్ ఓదెలు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వరంగల్లో జరిగే బిఆర్ఎస్ ప్లీనరీ విజయవంతం చేయాలి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని మారుతీ ఫంక్షన్ హల్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతు ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ప్లినరి విజయవంతం చేయగలరని కోరారు ఓదెల మండలం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని నాయకులకు పిలుపునిచ్చినారు అనంతరం మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గట్టు శ్రీనివాస్ మండలంలోని మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, నాయకులు గుండేటి మధు, ఐ రెడ్డి కిషన్ రెడ్డి ,దామోదర్ రెడ్డి,పత్తి సమ్మిరెడ్డి అరెల్లి మొండయ్య,రౌతు జలపతి,పోతుగంటి రాజు,ఇంద్రారెడ్డి, కర్రె మహేందర్ రెడ్డి,పోలోజు రమేష్,రమణారెడ్డి, బుద్దే కుమారస్వామి మద్దెల శ్రీనివాస్,సురేష్ గౌడ్,గొర్ల కుమార్,శ్రీనివాసు, భోగే సదానందం, రాచర్ల గడ్డం శ్యామ్, సూత్రాలు శ్రావణ్, కొంగ్ర రవి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, బిఆర్ఎస్ యువ నాయకులు,పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని కొలనూర్ రైల్వే గేట్ వద్ద క్రీ.శే భారత దేశ మాజి ఉప ప్రధాని బాబు జగ్జివన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీనజనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్గీవన్ రామ్ మరి ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేశారు అని అన్నారుభారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉన్నది అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో నాయకులు కాసారపు శ్రీనివాస్, అల్లు సతీష్, గాజుల శివశంకర్, జంగం కొంరయ్య, కందుల అశోక్ , మాటూరి ఎల్లయ్య, తోట గట్టయ్య, మేర శంకరయ్య, బోయిని కుమార్, అసరి వెంకటేష్, పేరం కొమురయ్య, దొంగల రవి, బండారి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నీరేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని రాంనగర్ ప్రధాన రహదారిపైన చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నారదాసు మారుతీ, అచ్చ వేను, బొబ్బిలి సతీష్, నాముతాబాద్ కిరణ్ జీ, సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ, ఇరుగురాల శ్రవణ్, రామ రాజు, అవునూరి వెంకటేష్, బచ్చులా రాములు తదితరులున్నారు.

## పోస్టుల భర్తీకై అభ్యర్థులకు పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

సింగరేణి ఆర్జీ 2 ఎంవిటిసిలో సర్వే విభాగం అసిస్టెంట్ ౘెన్ మెన్, హెడ్ ౘెన్ మెన్ పోస్టుల భర్తీకై అర్హత గల అభ్యర్థులకు శనివారం పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఎం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై పరీక్షలు ప్రారంభించారు. 5 అసిస్టెంట్ ౘెన్ మెన్ పోస్టులు, 2 హెడ్ ౘెన్ మెన్ పోస్టుల భర్తీకై పరీక్షలు నిర్వహించగా, 6 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఎం.రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్స నల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఎంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సర్వే అధికారి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 5ని సందర్శించిన డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 ప్రాజెక్టును సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, (పా) కె.వెంకటేశ్వర్లు శనివారం తనిఖీ చేశారు. ముందుగా వ్యూపాయింట్ నుంచి ప్రాజెక్ట్‌లో ఉత్పత్తిని పరిశీలించారు. ఉత్పత్తి లక్ష్యం సాధించే దిశగా భవిష్యత్ ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. ౘడైరెక్టర్ వెంట ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ మెనేజర్ డి.రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, అఫిషియేటింగ్ మెనేజర్ పి.శ్రీనివాస్, సర్వేయర్ దీటి చంద్రమోళి తదితరులున్నారు.

## చైతన్యపురి కాలనీలో ఉచిత వైద్య శిబిరం



గోదావరిఖని, ప్రభాతవార్త:

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురి కాలనీలో చైతన్యపురి కాలనీ వెల్ఫేర్ సొసైటీ, ౘచెతన్యపురి కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు సాయి గణేష్, భాను ప్రసన్న, అన్వర్ వారి వైద్య బృందంతో కలిసి గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి, 4వేల రూపాయల విలువ గల ప్రొటీన్ పౌడర్, మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా కాలనీవాసులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్నూరి శంకర్, ఎండి.గౌస్, కన్నూరి తిరుపతి, రేణిగుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గామామిడాల శ్రీకాంత్

బుగ్గారం ప్రభాతవార:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం గంగాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది మామిడాల శ్రీకాంత్ కుమార్ బార్ అసోసియేషన్ ధర్మపురి ఎలక్షన్స్ లో జనరల్ సెక్రటరీగా గెలుపొందిన సందర్భంగా మండల పద్మశాలి సేవ సన్నఘ ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. శాలువాతో సన్మానం చేసి నోరు తీపి చేసుకున్నారు ఈ కార్యక్రమంలో బుగ్గరం మండల పద్మశాలి అధ్యక్షులు బండారి మహేష్, ఉపాధ్యక్షులు బంక రాజ్ కుమార్, రాజానర్స్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీనివాస్,ఆలయ కమిటీ అధ్యక్షులు బుధరపు పరమేశ్వర్. న్లి. లీశిగిది గాలిపెల్లి మహేష్, ఇట్ట సురేష్, చెట్పల్లి ప్రభాకర్,దూస మహేష్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ప్రభాతవార్త:



అణగారిన వర్గాల సంక్షేమం కోసం మాజీ ఉప ప్రధాని డా .బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్ని శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహంతో పాటు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ పరితపించేవారని పేర్కొన్నారు. అతి చిన్న వయసులోనే మంత్రి అవడమే కాకుండా వివిధ శాఖల్లో సేవలు అందించారని, ప్రస్తుత యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్ వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, ఏఎంసి వైస్ ఛైర్మన్ సంగ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో ఆలయ అలంకరణ

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రం లోని శ్రీ కళ్యాణ రామ చంద్ర స్వామి ఆలయం లో శనివారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ని వివిధ సంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పచ్చని పందిరి పాలపోరక (కానుగు ఆకు) మంగళ వాయిద్యాల మధ్య మహిళల మంగళహారతులతో ఎడ్ల బండ్లపై ఊరేగింపుగా కానుగాకుతో వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షి ణ అనంతరం చలువ పందిల్లకు ఆకులు పెట్టి మావిడాకుల తోరణాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు కళ్యాణానికి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చలువ పందిళ్లు ,త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్టు ఆలయ ధర్మకర్త, అనంతుల భూమయ్య,ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు

## ముగిసిన శ్రీ రామాయణ ప్రవచనాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని వైశ్య భవనంలో గత 12 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ రామాయణ ప్రవచ నాలు శుక్రవారం రాత్రి శ్రీరామ పట్టాభిషేకంతో ముగిశాయి. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామ్మోహన్రావు, సతీమణి రమాదేవి లు 12 రోజులపాటు రామాయణ ప్రవచనాలు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించారు. రామాయణము యొక్క వైభవము, వాల్మీకి మహర్షి యొక్క గొప్పతనము, నారదుడు వాల్మీకి మహర్షికి చెప్పిన సంక్షేమ రామాయణము, శ్రీ రామాయణ ఆవిర్భావ ఘట్టము, అయోధ్య నగరం మరియు ప్రజల శీల వైభవములను గూర్చి ప్రవచించారు.చివరి రోజున శ్రీరాముని పట్టాభిషేకంతో ప్రవచనాలు ముగిశాయి. మహిళలు తరలివచ్చి ప్రతిరోజు ప్రవచనాలు విన్నారు.రామాయణ ప్రవచనాలు మనిషిని సంస్కారవంతంగా తీర్చిదిద్ది మానవ జీవితంలోని మౌలిక విలువలు, నీతి ,నియమాలు నేర్పించడానికి రామాయణం కన్న గొప్ప కావ్యం లేదని రామ్మోహన్రావు అన్నారు.

## పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి ప్రభాతవార్త:



పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రభుత్వం రేషన్ కార్డులపై లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా పెగడపల్లిమండల గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో నిరుపేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమైందని పేర్కొన్నారు. గత పాలకులు నిరుపేదల పట్ల నిరక్ష ్యం వహించారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, నాయకులు బుర్ర రాములు గౌడ్, ఒరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల ప్రదీప్,కొత్తూరి బాబు,అరెల్లి లక్ష్మీ ్మ రాజం, బొమ్మెన స్వామి,పోనగంటి రాజయ్య,ఇరుగురాల భూమెష్, గుడివందుల లక్ష్మణ్, ఆటో స్వామి,బొమ్మెన పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో సన్న బియ్యం పథకం

పేద కుటుంబాలకు వరం లాంటిది

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ధర్మారం మండల కేంద్రం మరియు పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామ రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నమని,అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేస్తామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలన్న ఆలోచన అన్న చేశారా అని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత శిగిది బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని,పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ అలసత్వం పాటించారదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశను కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్

రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు . శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ..మంచినీళ్ల భావి చౌ రాస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ లత , అధికారులు , పుర ప్రముఖులు దళిత నాయకులు ఆయన విగ్రహం నకు పూల మలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్రం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన అందించిన మహనీయుడని అన్నారు.1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండోపాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్రంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు.నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన అన్నారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ లత మాట్లాడుతూ, ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. మాజీ మున్సిపల్ ఛైర్మన్ విజయలక్షి ్మ ఆర్డీవో మధుసూదన్ డీఎస్పి రఘు చందర్ మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ అధికారులు , జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

– మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్

ముత్తారం, ప్రభాతవార్త.

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో మరెతర రాష్ట్రంలో లేని విధంగా రేషన్ కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారునికి 6 కిలోల చొప్పన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం అందించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చిందని, ప్రధానంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని అన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీలో పరిమితి పెంపు, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మంత్రి శ్రీధర్బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ ముఖేష్ కన్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ గా ఎన్నిక కాబడి జగిత్యాల లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ,ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మన్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్న బోగోజీ. ముకేశ్ ఖన్నా

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన సేవలను తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్మరించుకొన్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూ జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని , ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమని , మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు.

## గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మ లు

**నేదునూరి జ్యోతి.**

హసన్ పర్తి, మార్చి 5, ప్రభాతవార్త.

భారత కమ్యూనిస్టు పార్టీ బలానికి గ్రామంలో ఉన్న గ్రామ శాఖలే పట్టుకొమ్మలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి గిన్నారపు రాజు అధ్యక్షతన నిర్వహించిన, గ్రామ శాఖ మహసభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జ్యోతి మాట్లాడుతూ, వర్గ పోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలే పునాదిగా పనిచేస్తాయని గుర్తు చేశారు. దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడీ పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిందన్నారు. నిజాలను నిగ్గు తేల్చి,స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం, దేశ పురోగతి కోసం, అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సభల విజయవంతానికి విరివిగా విరాళాలు అందించి సహకరించాలని పిలుపునిచ్చారు అనంతరం బికేఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీల కమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమోళి మాట్లాడుతూ దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి 100 సంవత్సరాల ఉత్సాహాలను ఘనంగా నిర్వహించి జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని తెలిపారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది.

## జగిత్యాల జిల్లా సిపిఎస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ టి జి సి పి ఎస్ ఇ జగిత్యాల జిల్లా సి పి ఎస్ యూనియన్ ఉద్యోగ, ఉపాధ్యాయ సమావేశంలో శనివారం రాష్ట్ర టి జి సి పి ఎస్ ఇ యు అధ్యక్షులు లింగమొళ్ళ దర్శన్ గౌడ్.. , రాష్ట్ర కోశాధికారి లింగారెడ్డి మారం ఆధ్వర్యంలో జరిగినది. ఇట్టి సమావేశంలో సి పి ఎస్ సంఘం ఆవిర్భావం ఆవశ్యకత మరియు సంఘము బలోపేతం గురించి మరియు పాత పెన్షన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడం పై చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఫ్యామిలీ పెన్షన్ లోని లోపాల, ప్రభుత్వం చెల్లించే మ్యాచింగ్ గ్రాంట్స్ జమ కాకపోవడం ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు పరుస్తున్న యు పి ఎస్ గురించి, సి పి ఎస్ ఉద్యోగులకు సంబంధించిన విషయంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. త్వరలో వీటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఇట్టి కార్యక్రమం నందు జగిత్యాల జిల్లా టి జి సి పి ఎస్ఇ యు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసిఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో టీజీ సీపీఎస్ ఈయు జిల్లా శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది జిల్లా కార్యవర్గంజిల్లా అధ్యక్షులు సాయిని శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజేందర్,ట్రెజరర్ రాజశేఖర్ వైస్ ప్రెసిడెంట్ లు పొన్నాల గంగాధర్ రెడ్డి కారుణ్య కుమార్ ఉమెన్ వైస్ ప్రెసిడెంట్ సంధ్యా రాణి అసోసియేట్ ప్రెసిడెంట్ లుబి. శ్రీహరి రమేష్ సంయుక్త కార్యదర్శి లు పత్రి గంగారెడ్డి. నాగరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ లు జి. గణేష్, ఆర్. వెంకటేష్ ఈసీ మెంబర్ లు జి . మహేష్, సల్మాన్ విజయ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రభాతవార్త సుబేదారి:

భారత దేశ మాజీ ఉప ప్రధాని శ్రీ. బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు !! వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, ఏం.ఎల్.సి బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, !! జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గార్లు బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడుజవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారు.దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రాం కె దక్కుతుందని అన్నారు.భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరువలేనిదని ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, నేషనల్ డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, ఎస్. కుమార్ యాదవ్, మహమ్మద్ నసీర్, మాడిశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు పాల్గొన్న మాజీమంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్, మాజీ మంత్రి జి. రాజేష్ గౌడ్ మరియు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నాయకులు, అధికారులు హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ,"బాబు జగ్జీవన్ రామ్ గారు దళితుల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడు. ఆయన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి," అని అన్నారు.కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరిస్తూ పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ వేడుకలు స్థానిక ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధుల సమక్షంలో జరిగాయి.

## బాబు జగ్జీవన్ రావుకు ఘన నివాళులు

ప్రభాతవార్త ఎలిగేడు:

దళిత హక్కుల పోరాటయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 118 వ జన్మదిన వేడుకల్ని శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రావు కృషి ఎనలేనిది అన్నారు భారతదేశంలో 50 సంవత్సరాలు రిజర్వేషన్లను పార్లమెంటులో కాపాడుకుంటూ వచ్చిన గొప్ప సామాజికవేత్త జగ్జీవన్ రామ్ అన్నారు పాలకులు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య మాజీ ఎంపీపీ కవ్వం పెల్లి లక్ష్మీ దుర్గయ్య దళిత నాయకులు బావయ్య నేతరిపోవయ్య కాంపెల్లి నారాయణ బసంపల్లి శ్రీనివాస్ ఎర్ర శంకర్ లచ్చయ్య సదానందం రవీందర్ సచిన్ రవి శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు కొండ రవి కంపల్లి రాజేశం వద్దూరి శ్రీనివాస్ కొండయ్య నాజర్ సంపత్ ఓదెలు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహోన్నత నేత, బాబు జగ్జీవన్ రామ్

**మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ బడుగు బలహీన వర్గాల ఆదర్శమూర్తిమాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభాత వార్తా సుబేదారి:

బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు హాజరై బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ గారు మాట్లాడుతూ... బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అనే వివక్షతను ఎదుర్కొని దేశంలోనే అత్యున్నత స్థాయికి ఎదిగారని కీర్తించారు. 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారు. అనంతరం మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారని అన్నారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా అయ్యారని దేశ ప్రజలకు ఉప ప్రధానిగా సైతం సేవలందించారని వివరించారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారని తెలిపారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. జగ్జీవన్ రామ్ గారు నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ బాబు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఇంతల యాదగిరి, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నయీముద్దీన్, సదాంత్, ఖలీల్, మహేందర్, కేశవరెడ్డి, వీరస్వామి, రఘు, రాజ్ కుమార్, యాకూబ్, అశోక్, దశరథం, ప్రదీప్, దేవమ్మ, రామ్మూర్తి, రాకేష్, ప్రశాంత్, అనిల్, సృజన్, చందర్, దువ్వ కనకరాజు, మహమూద్, శంకర్, శ్రీధర్, కోటేశ్వర్, వీపీ రెడ్డి, వేణు, పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ప్రభాతవార్త సుబేదారి:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 31 వ డివిజన్ వాసవి కాలని, దుర్గాదేవి కాలని మరియు ప్రశాంత్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజ్‌కు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి.మంజూరు చేసిన పనులను నిర్దిష్ట సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని అన్నారు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.